జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## నేరాల నియంత్రణే ప్రభుత్వ లక్ష్యం

- గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం
- శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా ఉండాలి
- ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలతో సీఎం చంద్రబాబు


అమరావతి: 'నేరాల నియంత్రణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గత ఐదేళ్లూ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, మళ్లీ శాంతి భద్రతలను గాడిలో పెట్టాలని శిక్షణ పూర్తిచేసుకున్న ప్రొబెషనరీ ఏఎస్పీలు, మిగతా.. 2లో



### వచ్చే విద్యా సంవత్సరంలోపు

## తల్లికి వందనం అమలు

- పాఠశాలల పునప్రారంభంలోపు మెగా డీఎస్సీ అమలు
- కేంద్రం ఇచ్చే పదివేలకు రాష్ట్రం మరో పదివేలు జమ
- కళాశాలలకు దశల వారీ చెల్లింపులు
- పథకాలపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం..



అమరావతి, మహానాడు: వచ్చే విద్యాసంవత్సరంలోపు తల్లికి వందనం అమలు చేయాలని ఆర్థిక శాఖకు ఏపీ కేబినెట్ ఆదేశాలు జారీ చేసింది. పీఎం కిసాన్‌కు కేంద్రం డబ్బులు విడుదల చేసినప్పుడు రాష్ట్రంలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చింది. రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.10 వేలతో పాటు ప్రభుత్వం మరో రూ.10 వేలు ఇవ్వాలని నిర్ణయించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారు. వీలైనంత తర్వగా పథకాలను అమలు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఇప్పటికే పింఛన్ పెంపు, దీపం పథకాలను, మెగా డీఎస్సీ ప్రకటన, అన్న కాంటీన్ల పునరుద్దరణ వంటి వాటిని అమలు చేశారు. మరికొన్ని హామీలను కూడా అమలు చేసే దిశగా సీఎం ముందుకు వెళ్తున్నారు. తాజాగా ముఖ్య మంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో సూపర్ సిక్స్ పథకాలపై చర్చ జరిగింది. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలాగే పలు కీలక పథకాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. వచ్చే విద్యా సంవత్సరం లోపు తల్లికి వందనం అమలు మిగతా.. 2లో

SSE SHIRDI SAI ELECTRICALS LTD

### 'షిర్డిసాయి'కి

## కూటమి తొలి ఝలక్

- స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు
- ప్రయాస్ నివేదికతో షిర్డిసాయికి తొలి షాక్
- అధికారంలోకి వచ్చినా షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌పై చర్యలు తీసుకోకపోవడంపై టీడీపీలో అసంతృప్తి
- ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోకపోవడంపై పెదవి విరుపు
- ఇటీవల ఉన్నతహోదా పొందిన అధికారి రాయబారం చేశారన్న విమర్శలు
- జగన్ జమానాలోనూ అంటకాగిన అధికారి రాయబారంతోనే చర్యలు నిలిచిపోయాయన్న అసంతృప్తి
- ఆ విమర్శలు తొలగించుకునేందుకు సిద్ధమవుతున్న కూటమి సర్కారు

అమరావతి, మహానాడు: వైఎస్సార్సీపీ పాలనలో అందిన కాడికి దండుకున్న జగన్ అస్మదీయ సంస్థ షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు కూటమి సర్కార్ మొదటిషాక్ ఇవ్వబోతోంది. వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను రద్దు చేయనుంది. అదంతా వృథా ఖర్చంటూ ఇంధన పరిశోధన సంస్థ ప్రయాస్ ఇచ్చిన నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకోనుంది.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో అస్మదీయులకు లబ్ధి చేకూరుస్తూ తీసుకున్న పలు నిర్ణయాలను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతోంది. వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు పనులను రద్దుచేయనుంది. గత ప్రభుత్వంలో రాష్ట్ర విద్యుత్‌రంగాన్ని శాసించిన షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు ఇది శరాఘాతమే! రైతుల నుంచి వ్యతిరేకత వస్తున్నా పట్టించుకోకుండా జగన్ మిగతా.. 2లో

"అధికారంలోకి వచ్చి ఏడునెలలవుతున్నప్పటికీ.. జగన్ జమానాలో ఒక వెలుగు వెలిగిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ అక్రమాలకు సంబంధించి.. కూటమి సర్కారు ఎలాంటి చర్యలు తీసుకోని వైనంపై అసంతృప్తితో ఉన్న టీడీపీ శ్రేణులను మెప్పించే నిర్ణయం తీసుకునేందుకు, సర్కారు సిద్ధమవుతోంది. అందులో భాగంగా ఆ కంపెనీకి ఇచ్చిన వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్‌మీటర్ల ప్రక్రియను రద్దు చేయాలని, సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు సమాచారం. ప్రయాస్ అనే ఇంధన పరిశోధన సంస్థ ఇచ్చిన నివేదిక ఆధారంగా సర్కారు చర్యల కొరడా ఝుళిపించనుంది.

జగన్ జమానాలో చెలరేగిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ జగన్-అవినాష్‌రెడ్డి బినామీ సంస్థ అని, టీడీపీ విపక్షంలో ఉండగా ఆరోపణలు చేసింది. తాము అధికారంలో వచ్చిన తర్వాత దానిపై విజిలెన్స్ విచారణ జరిపి, భూములను స్వాధీనం చేసుకుంటామని టీడీపీ నేతలు హెచ్చరించారు. బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ కూడా, షిర్డిసాయి అక్రమాలపై ఆరోపణలు గుప్పించారు. నాటి సర్కారు చేసిన కేటాయించిన భూములను రద్దు చేయాలమని కోరుతూ.. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోర్టులో కేసు కూడా దాఖలు చేసిన విషయం తెలిసిందే.




అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడునెలలవుతున్నప్పటికీ, షిర్డిసాయి అక్రమాలపై విచారణ జరపక పోవడం, దానికి కేటాయించిన భూములను స్వాధీనం చేసుకోకపోవడంపై టీడీపీ నేతల్లో అసంతృప్తి వ్యక్తమయింది. ఈ విషయంలో ఇటీవలే 'ఉన్నతపదవి' పొందిన ఐఏఎస్ చక్రం తిప్పి.. షిర్డిసాయి కంపెనీతో రాయబారం నిర్వహించినందుకే, ఆ సంస్థపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న చర్చ అటు సోషల్‌మీడియాలో కూడా జరిగిన విషయం తెలిసిందే.

అసలు సదరు అధికారికి ఉన్నత పదవి దక్కడం వెనక.. ఆ సంస్థతోపాటు అదానీ కూడా చక్రం తిప్పారన్న ప్రచారం కూడా జోరుగా జరిగ్ని విషయం తెలిసిందే. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, పాలక ప్రభుత్వంలోని పెద్దల 'అవసరాలు తీర్చి' బతుకు-బతికించు సిద్ధాంతంతో వారిని మెప్పించడ ంలో నిష్ణాతుడనే పేరున్నందుకే, ఆయన రికార్డు స్థాయిలో అదే శాఖలో కొనసాగారన్న వ్యాఖ్యలు కూడా వినిపించిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ నాటి అక్రమాలపై చర్యలు ఏవంటూ.. అటు మీడియాలోనూ పుంఖానుపుంఖాల కథనాలు వెలువడుతున్నాయి. ఈ క్రమంలో దిద్దుబాకు దిగిన సర్కారు, ప్రయాస్ అదే ఇంధన పరిశోధన సంస్థను నియమించింది.

ఆ సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం.. షిర్డిసాయి కంపెనీకి ఇచ్చిన స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు ప్రక్రియ అసంబద్ధమని తేల్చింది. దానితో కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేయాలని సిఫారసు చేసినట్లు సమాచారం."

## కూటమి అప్పులపై జగన్ మీడియా కాలకూట విషం

- బాబు ప్రభుత్వం చేసిన అప్పు రూ.42,237 కోట్లు మాత్రమే
- జగన్ చేసిన అప్పులకు, నెల నెలా కట్టాల్సిన వడ్డీనే రూ.2400 కోట్లు
- ఈ ఏడు నెలలకి జగన్ చేసిన అప్పు మీద కట్టిన వడ్డీనే 16,800కోట్లు

(ఏ.బాబు)

చంద్రబాబు వచ్చిన ఏడు నెలల్లోనే రూ.1.19 లక్షల కోట్ల అప్పు అని పచ్చి అబద్ధాలను జగన్ రెడ్డి, భారతీ రెడ్డితో రాయించాడు. ఇప్పటి వరకు 7 నెలల్లో చంద్ర బాబు ప్రభుత్వం చేసిన అప్పు, కేవలం రూ.42,237 కోట్లు మాత్రమే. ఇందులో కేవలం ఎన్టీఆర్ భరోసా




పెన్షన్లకే రూ.20,581 కోట్లు ఖర్చు చేశారు. అదీ కాక జగన్ చేసిన అప్పులకు, నెల నెలా కట్టాల్సిన వడ్డీనే రూ.2400 కోట్లు. అంటే ఈ ఏడు నెలలకి జగన్ చేసిన అప్పు మీద కట్టిన వడ్డీనే 16,800కోట్లు.

ఇక జగన్ రాసిన ఫేక్ పూర్తిగా విశ్లేషిద్దాం. RBI నుంచి 74,287 కోట్ల అప్పు తీసుకునట్టు సాక్షిలో రాశాడు. నిజానికి జూన్ 12 మిగతా.. 2లో

### విశాఖ, విజయవాడ మెట్రో

## ప్రాజెక్టులపై బాబు సమీక్ష

- 2017 మెట్రో పాలసీ అధారంగా ఫండింగ్ మోడల్స్‌పై చర్చ
- రెండు నగరాల్లో డబుల్ డెక్కర్ విధానంలో 25 కి.మీ మేర మెట్రో నిర్మాణం



అమరావతి, మహానాడు: విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. 66 కి.మీ మేర విజయవాడ మెట్రో, 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టేందుకు ఇప్పటికే డిపిఆర్ లు ఆమోదించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల అంశంపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు.

మెట్రో ఎండి రామకృష్ణారెడ్డి ప్రజెంటేషన్ ద్వారా మెట్రో ప్రాజెక్టు స్థితిగతులను వివరించారు. 2017లో వచ్చిన కొత్త మెట్రో పాలసీ ప్రకారం మన రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టులకు ఫండింగ్ మోడల్స్ పై ముఖ్యమంత్రి చర్చించారు. 2017 వరకు 100 శాతం నిధులు కేంద్రం భరించే విధానం లేదు. అయితే 2017 పాలసీ ప్రకారం 100 శాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కోల్‌కత్తాలో 16 కి.మీ మేర ప్రాజెక్టు చేపట్టారు. రూ.8,565 కోట్లతో మిగతా.. 7లో



## పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మంత్రులదే

- సీఎం చంద్రబాబు

విజయవాడ,మహానాడు: మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో పాలనా అంశాలపై సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు. కొత్త ఏడాదిలో అమలు చేయాల్సిన వివిధ పథకాలపైనా చర్చించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'తల్లికి వందనం' కార్యక్రమాన్ని అమలు చేసే అంశంపై చర్చ జరిగింది. రైతులకు, మత్స్యకారులకు అందించే ఆర్థిక సాయాన్ని రూ.20,000ను ఒకేసారి చెల్లించే అంశంపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మిగతా.. 7లో



06

ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు



03

పంట సాగుచేసిన ప్రతి రైతుకు రైతు భరోసా



03

రజకుల ఉన్నతే చంద్రబాబు లక్ష్యం




## కోటి మంది టీడీపీ కార్యకర్తలకు బీమా!

- యునైటెడ్ ఇండియాతో పార్టీ తరపున లోకేష్ ఎంఓయు
- జనవరి 1నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా అగ్రిమెంట్


అమరావతి, మహానాడు: మరికొద్దిరోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేలా పార్టీ జాతీయ మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, జనవరి 2025



## జర్నలిస్ట్ కృష్ణారావు పుస్తకం ఆవిష్కరించిన చంద్రబాబు

**విజయవాడ,మహానాడు:** సీనియర్ జర్నలిస్ట్ అప్పరుసు కృష్ణారావు మాజీ ప్రధానమంత్రి పీ.వీ.నరసింహారావు దేశానికి చేసిన సేవలు, ఆయన రాజకీయ జీవితం గురించి తెలిసేలా రచించిన 'పాములపర్తి వెంకట నర సింహారావు' పుస్తకాన్ని సీఎం చంద్రబాబు నాయుడుకి అందించారు. సమకాలీన చరిత్రలో చెప్పుకోదగ్గ రాజకీయ నేత, ఆర్థిక సంస్కర్త అయిన పీవీ నరసింహారావు 18 భాషలు తెలిసిన మేధావి అని, ఆయన గురించి ఈ తరం తెలుసుకునేలా సరళమైన భాషలో సంక్షిప్తంగా రాశారంటూ అప్పరుసు కృష్ణారావు ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. ఈ పుస్తకం గురు వారం నుంచి విజయవాడలో ప్రారంభం కానున్న పుస్తక మహో త్సవం కార్యక్రమంలో విడుదల కానుంది. సీఎంకు పుస్తకం అందజేసిన వారిలో అప్పరుసు కృష్ణారావుతో పాటు సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు ఉన్నారు.





## కోటి మంది టీడీపీ కార్యకర్తలకు బీమా!

(మొదటిపేజీ తరువాయి..)

ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉండవల్లి నివాసంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు మంత్రి, యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మ్యాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం.

ఈ ఒప్పందం ప్రకారం జనవరి 1, 2025 నుంచి డిసెంబర్ 31,2025వరకు కోటిమంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో రూ.42 కోట్ల రూపాయలు పార్టీ చెల్లించింది. వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తంలో ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ. 5 లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా యువనేత నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు.

కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకూ రూ.138 కోట్లు ఖర్చుచేశారు. గత అరాచక ప్రభుత్వంలో కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయ విభాగాన్ని ఏర్పాటుచేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటుచేశారు. మృతిచెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్ తోపాటు కృష్ణాజిల్లా చల్లపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుచేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు. కుటుంబ సభ్యుల మాదిరి పార్టీ కేడర్ ను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు లోకేష్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## నేరాల నియంత్రణే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

డీఎస్పీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరేందుకు సిద్ధంగా వున్న ఎస్పీలు, డీఎస్పీలు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు.

వారితో సమావేశంలో ముఖ్యమంత్రి పలు ఆదేశాలు ఇచ్చారు. "గతంలో రౌడీలు రాజకీయ పార్టీల్లోకి వచ్చినా పార్టీలు మద్దతు తెలిపేవి కావు. కానీ నేడు నేరస్తులే రాజకీయ ముసుగు వేసుకున్నారు. మొన్నటివరకు సోషల్ మీడియాలో ప్రత్యర్థులను-వారి కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇప్పుడు నియం త్రిస్తున్నాం. గత ఐదేళ్లలో కొందరు కళంకిత పోలీసు అధికారులు కూడా ఇష్టారీతిన వ్యవహరించి వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చారు. పోలీసులను శాంతి భద్రతల కోసం కాకుండా రాజకీయ నేతలపై కక్ష తీర్చుకోవడానికి గత ప్రభుత్వం ఉపయోగించుకుంది. గంజాయి, డ్రగ్స్ రాష్ట్రాన్ని హబ్‌గా మార్చేసింది. రాష్ట్రం నుంచే అన్ని చోట్లకు పంపిణీ జరిగేది. దీంతో నేరాల సంఖ్య పెరిగిపోయింది. గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేయడంపైనా దృష్టిపెట్టాం. మీరు కూడా ఎక్కడా విధుల్లో రాజీ పడొద్దు. గంజాయి రవాణా, బెల్ట్ షాపులు నిర్వహణ, ఇసుక అక్రమంగా తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోండి." అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయండి

'సైబర్ నేరగాళ్లు కూడా రానున్న రోజుల్లో మీకు ఒక సవాల్ గా మారతారు. వారికంటే మెరుగ్గా ఆలోచించినప్పుడే నేరాలను అరికట్టగలుగుతారు. నేరస్తులకు మీరు ఎక్కడా అవకాశం ఇవ్వొద్దు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు, తద్వారా ఉద్యోగాలు వస్తాయి. నా అంచనాలకు అనుగుణంగా మీరు పని చేయాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఉండాలి. గతంలో పోలీసులకు టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చాం. బాడీ ఓన్ కెమెరాలు, సీసీ కెమెరాలు, వంటి పరికరాలు తెచ్చాం. తద్వారా నేరస్తులను గుర్తించడంతో నేరాల సంఖ్య తగ్గింది. కానీ గత ఐదేళ్లు వాటిని నిర్వీర్యం చేశారు. మహిళలు, చిన్నారులపై కొందరు మానవత్వం మరిచి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలి. అసాంఘిక కార్యకలపాలను కట్టడి చేయాలి' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## 6 లేన్లతో హైవేకు రూ.1000 కోట్లు మంజూరు

### - ఏపీకి కేంద్రం గుడ్‌న్యూస్!

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ చెప్పింది. తాజాగా మరో నేషనల్ హైవేకు భారీగా నిధులు కేటాయించింది. ఇప్పటి వరకు ఉన్న జాతీయ రహదారి కారిడార్‌ను మరో జాతీయ రహదారికి కలుపుతూ 6 లేన్ల రహదారి నిర్మించేందుకు ఏకంగా రూ.1000 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్రం తెలిపింది. ఇక ఈ నిర్ణయంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మోదీ సర్కార్‌కు ధన్యవాదాలు చెప్పారు. టీడీపీ-జనసేన-బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్‌లోకి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు సహా అన్నింటినీ తీసుకురావడంలో సఫలం అవుతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఏపీకి నరేంద్ర మోదీ సర్కార్ మరో తీపికబురు అందించింది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న వివిధ నేషనల్ హైవేల విస్తరణకు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా మరో నేషనల్ హైవే విస్తరణకు భారీగా నిధులు మంజూరు చేసింది. అనకాపల్లి - ఆనందపురం నేషనల్ హైవే 16 కారిడార్‌ను నేషనల్ హైవే 516సీ లోని షీలానగర్ జంక్షన్‌ను కలుపుతూ 6 లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణానికి ఆమోదం కల్పించింది.

## వచ్చే విద్యా సంవత్సరంలోపు తల్లికి వందనం అమలు

(మొదటిపేజీ తరువాయి..)

చేయాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేసింది. పీఎం కిసాన్‌కు కేంద్రం డబ్బులు విడుదల చేసినప్పుడు, రాష్ట్రంలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చింది. రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.10 వేలతో పాటు , ప్రభుత్వం మరో రూ.10 వేలు ఇవ్వాలని నిర్ణయించారు.

పాఠశాలల పునప్రారంభంలోపు మెగా డీఎస్సీ అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యాసంస్థల యాజ మాన్యాలతో మాట్లాడి కొత్త విద్యాసంవత్సరం ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ చెల్లింపులు చేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు.

### ఒక్కొక్కటీ ప్రారంభిద్దాం

మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు ముఖ్య అంశాలపై చర్చించారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో జగన్ 21వేల కోట్ల రూపాయల ఉద్యోగుల సేవింగ్ నిధులు మళ్లించాడని.. ఉద్యోగులకు ఎలా న్యాయం చేయాలనే దానిపై చర్చ జరిపారు. జగన్ ఉద్యోగులకు చేసిన నష్టం భర్తీకి ప్రత్యామ్నాయం చూసి వారికి న్యాయం చేయాలని సీఎం సూచించారు.

ఆర్థిక వెసులుబాటు బట్టి ఒక్కో ఎన్నిక హామీ అమలు చేసుకెల్దామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా



పింఛన్ పెంపు, అన్న కాంటీన్లు పునరుద్ధరణ, దీపం పథకం అమలు, మెగా డీఎస్సీ ప్రకటన చేశామని తెలిపారు. కొత్త ఏడాది ఆర్థిక వెసులుబాటు బట్టి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి పథకాలు ఒక్కొక్కటీ ప్రారంభిద్దామని మంత్రులతో చంద్రబాబు అన్నారు. కళాశాలలకు ఫీజ్‌రీఎంబర్స్‌మెంట్ నేరుగా ప్రభుత్వం చెల్లిస్తుంది కాబట్టి ఎక్కడా విద్యార్థులు చదువుకు ఇబ్బంది పడకుండా, కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ భారం విద్యార్థులపై లేకుండా కళాశాలలకు దశల వారీ చెల్లింపులు చేస్తూ విద్యాసంస్థలు, తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని నిర్ణయించారు.

### రైతుల ఖాతాల్లో నగదు జమ

"మనం ఇచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాల్సిందే" అని సీఎం అన్నారు. ఆర్టీసీ బస్‌లో ఉచిత ప్రయాణంపై మంత్రుల అభిప్రాయాలను ముఖ్యమంత్రి అడిగిన తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం ముందు అమలు జరుపాలని ఆయన కోరారు. ఫీజు రీ ఇంబర్సెంట్ కొంత విడుదల చేయాలని.. విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఎవరూ ఆపవద్దని వెంటనే కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని సీఎస్‌కు కేబినెట్ చెప్పింది.

ఈ విషయాన్ని కళాశాలల యాజమాన్యాలకు వెంటనే చెప్పాలని చంద్రబాబు ఆదేశించారు. రెవిన్యూ సదస్సులు వలన ఎన్ని దరఖాస్తులు వచ్చాయని.. ఎన్ని పరిష్కారం అయ్యాయని సీఎం ప్రశ్నించగా.. రెవెన్యూ సదస్సుల్లో ఇప్పటివరకు 13వేల కు పైగా దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. సమస్యల కోసం అర్జీదారులు పదే పదే రాకూడదన్నారు. ఒకే సమస్యపై పదేపదే తిరగకుండా ఎంత త్వరగా పరిష్కారం చూపామన్నదే కీలకం కావాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## కూటమి అప్పులపై జగన్ మీడియా కాలకూట విషం

(మొదటిపేజీ తరువాయి..)

తరువాత నుంచి ఇప్పటి వరకు ఏపి ప్రభుత్వం తీసుకుంది రూ.42,237 కోట్లు. మరి జగన్ రెడ్డికి 74,287 కోట్లు ఎలా వచ్చింది ? కావాలంటే కింద, ఏ నెల ఎంత అప్పు తీసుకుంది. వివరంగా ఇచ్చాం. జగన్ రెడ్డికి 74,287 కోట్ల లెక్క చూపించే దమ్ము ఉందా ?

పౌర సరఫరాల శాఖ నుంచి రూ.2 వేల కోట్ల రుణం అని రాశాడు.. ఇందులో జగన్ పెట్టి వెళ్ళిన ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లుని కూటమి ప్రభుత్వం తీర్చింది.

అమరావతికి ప్రపంచ బ్యాంక్ ఇస్తున్న అప్పు రూ.15 వేల కోట్లతో రాష్ట్రానికి సంబంధం లేదు. అది కేంద్రం తీరుస్తుంది. అసలు ఈ అప్పు, రాష్ట్ర ప్రభుత్వ అప్పుగా ఏ తలకమాసిన సన్నాసి చూపించడు. జగన్ రెడ్డి లాంటి సైకో తప్ప.

అమరావతికి హడ్కో ఇచ్చే రుణం రూ.11 వేల కోట్లతో కూడా రాష్ట్రానికి సంబంధం లేదు. ఇది పూర్తిగా CRDA లావాదేవీలు. అమరావతి భూములు మీద వచ్చే ఆదాయంతో CRDA తీరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం సంబంధం లేదు. అయినా ఇంకా హడ్కో ఈ రుణాన్ని అధికారికంగా ఆమోదం తెలపలేదు.

జర్మనీ సంస్థ కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు ఇస్తుందని రాసారు. అది ఎప్పుడు ఇస్తారో, అసలు ఇస్తారో ఇవ్వరో కూడా తెలియదు.. ప్రతిపాదనను కూడా అప్పు ఇచ్చినట్టు రాసేసారు. 21 వేల కోట్లు CRDA ప్రతిపాదించిన అప్పుని కూడా తీసుకునట్టు రాసేసారు. అసలు ఈ రుణం ఎవరు ఇస్తారు, ఏమిటి అనేది ఎవరికీ తెలియదు. ఇది కేవలం ప్రతిపాదన మాత్రమే. ఇది కూడా సమీక్షలో సీయం అధికారులకు చెప్పింది. కనీసం రుణం ఇవ్వమని ఇప్పటి వరకు ఎవరినీ అడగలేదు. అయినా దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం ఉండదు. పూర్తిగా CRDA అప్పు ఇది.

మార్క్ ఫెడ్ ద్వారా 6000 కోట్ల అప్పుల సమీక్షణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇంకా రుణం ఎక్కడా తీసుకోలేదు. ఈ క్యాబినెట్ భేటీ జరిగిందే డిసెంబర్ 19న. ఇంకా రుణమే తీసుకోలేదు. ఏపీఎండీసీ రుణం రూ.5 వేల కోట్లు అని రాసాడు.. అసలు ఇది సాక్షికి ఎవరు చెప్పారో దేవుడికే తెలియాలి.

కాగ్ లెక్కల ప్రకారం 6 నెలలు అంటే జూన్ నుంచి నవంబర్ వరకు అయిన ప్రభుత్వ ఖర్చు : Rs.1, 09,328.46 కోట్లు (లక్షా 9 వేల కోట్లు)

(Expenditure on Revenue Account, Interest payment, Salaries, Employees Pensions, Subsidy Amounts. Source CAG) ఈ ఏడు నెలల్లో, రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పెద్ద ఖర్చులు ఇవి. ఇందులో కేంద్రం నుంచి వచ్చిన డబ్బులు లెక్క ఎక్కడా లేదు. జగన్ రెడ్డిలాగా రుషికొండ ప్యాలెస్ లు కట్టుకోలేదు, ఇంటి చుట్టూ కోట్లు పెట్టి ఇనుప కంచెలు కట్టు కోలేదు. కోట్లు ఖర్చుతో ఎగ్గ పప్పులు మెక్కలేదు

- NTR Bharosa Pensions (July to December) - Rs.20,581 Crores / 64 Lakhs
- Paddy Procurement - Rs.6000 Crores / 4 Lakhs
- Deepam Scheme - Rs.476.15 Crores / 81 Lakh Cycliners
- Roads - Rs.840 Crores
- ధాన్యం బకాయిలు - Rs.1674 Crores / 85000 Farmers
- NTR vaidya Seva బకాయిలు - 700 Crores
- Neeru CHettu Pending Bills - Rs.256 Crores
- Capital Farmers Arrears - Rs.400 Crores
- Chikki Eggs Arrears - Rs.178 Crores
- Upadii Haame Arrears - Rs.331 Crores
- NTR videsi vidya Arrears - Rs.33 crores
- Contractor Arrears - Rs.750 Crores
- Salaries and Other Arrears - Rs.300 Crores
- Released for Housing - 331 Crores

### RBI Loan Details

June
Jun 25, 2024 - Rs.2000 Cr

July
Jul 30, 2024 - Rs.3000 Cr
Jul 16, 2024 - Rs.2000 Cr
Jul 02, 2024 - Rs.5000 Cr

August
Aug 30, 2024 - Rs.4000 Cr
Aug 27, 2024 - Rs.3000 Cr

September
Sep 03, 2024 - Rs.4000 Cr

October
Oct 29, 2024 - Rs.3000 Cr
Oct 01, 2024 - Rs.3000 Cr

November
Nov 26, 2024 - Rs.2000 Cr
Nov 05, 2024 - Rs.2000 Cr

December
Dec 31, 2024 - Rs.5000 Cr
Dec 03, 2024 - Rs.4237 Cr

## 'షిర్డిసాయి'కి కూటమి తొలి ఝలక్

(మొదటిపేజీ తరువాయి..)

ప్రభుత్వం 18 లక్షల 58 వేల వ్యవరాయ పంపుసెట్లకు స్మార్ట్‌మీటర్లు ఏర్పాటుచేయాలని నిర్ణయిం చింది. రెండు శాతం అదనపు రుణం కోసం మీటర్లు ఏర్పాటుచేస్తున్నట్టు చెబుతున్నా అస్మదీయ సంస్థ షిర్డీసాయికి లబ్ధి చేకూర్చడమే అంతిమ లక్ష్యంగా ప్రాజెక్టును రూపొందించిందనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో 50వేల కనెక్షన్లకు స్మార్ట్‌మీటర్లను ఏర్పాటుచేశారు. మిగిలిన కనెక్షన్లకు స్మార్ట్‌మీటర్లపై ముందుకు వెళ్లకూడదని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్‌మీటర్లు, అనుబంధ పరికరాల కోసం జగన్ ప్రభుత్వం తొలిసారి 2020లో రూ.6,480 కోట్ల ప్రతిపాదనలతో టెండర్లు పిలిచింది. ఈ ధరలపై ఆరోపణలు రావడంతో టెండర్ల ప్రక్రియను రద్దుచేసింది. రెండోసారి అనుబంధ పరికరాలు, స్మార్ట్‌మీటర్లు, నిర్వహణ పనులుగా విడగొట్టి వేర్వేరుగా టెండర్లు పిలిచింది. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒక్కో కనెక్షన్‌కు సుమారు 35వేల చొప్పున ధరలను నిర్ణయించింది. స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుతో ఎలాంటి



ప్రయోజనాలు ఉంటాయనేదానిపై పైలట్ ప్రాజెక్టులు లేకుండానే గత ప్రభుత్వం ముందుకు వెళ్లింది. రైతులు, రైతు సంఘాల వ్యతిరేకతనూ పట్టించుకోలేదు. చివరకు వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు పెడితే విద్యుత్ ఆదా అయిందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో చేపట్టిన పైలట్ ప్రాజెక్టుతో ఇది రుజువైందంటూ వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది.

అయితే, ఈ మాటల్లో నిజంలేదని, పైగా ప్రజాధనం వృథా అని పైలట్ ప్రాజెక్టుపై ప్రఖ్యాత ఇంధన పరిశోధన సంస్థ ప్రయాస్ ఎనర్జీ గ్రూప్?తో ఆర్థిక శాఖ చేయించిన అధ్యయనంలో తేల్చింది. పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర మీటరింగ్, ఫీడర్ మీటరింగ్ విధానంలో కొద్ది మొత్తం అదనపు ఖర్చుతో విద్యుత్ ఆడిట్‌కు అవకాశం ఉందని నివేదించింది. దీని ఆధారంగా వ్యవసాయ విద్యుత్ వినియోగం, నష్టాల్ని తేలిగ్గా అంచనా వేయొచ్చని పీఈజీ చెప్పినా భారీ మొత్తం వెచ్చించి ప్రజలపై భారం వేయడానికే జగన్ ప్రభుత్వం మొగ్గుచూపింది. స్మార్ట్‌మీటర్లకు పెట్టే రూ.6,500 కోట్లను ఐదేళ్లలో వెనక్కి రాబట్టుకోగలమని గత ప్రభుత్వం సమర్థించుకునే ప్రయత్నం చేసింది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, జనవరి 2025

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, జనవరి 2025





# రజకుల ఉన్నతే చంద్రబాబు లక్ష్యం

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి: రజకుల ఉన్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వాలతోనే రజకులకు మేలు జరుగుతోందన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబునాయుడు రజకుల ఉన్నతికి పలు పథకాలు అమలు చేశారన్నారు. 1994-2004, 2014-19 మధ్యకాలంలో రజకుల అన్ని విధాలా అభివృద్ధి చేసేలా పథకాలు అమలు చేశారన్నారు. స్వయం ఉపాధి కోసం ఆదరణ పథకం పేరుతో రజకులకు అవసరమైన పనిముట్లు, పాత్రలు అందజేశారన్నారు.

సొసైటీలు ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు అందజేశారన్నారు. దోబిఘాట్ల నిర్మాణం చేపట్టామని, 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించామన్నారు. తరవాత వచ్చిన జగన్ అన్ని కులాల మాదిరిగానే రజకులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. టీడీపీ అమలు చేసిన పథకాలను నిలిపేసి, జగనన్న చేదోడు పేరుతో ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. మరోసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో, రజకులకు మంచిరోజులు వచ్చాయన్నారు.

చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రికి మంత్రి దిశానిర్దేశం చేశారు. తనకు చైర్ పర్సన్ గా అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబుకు, అందుకు సహకరించిన మంత్రి సవితకు సావిత్రి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని, ప్రభుత్వ పథకాలను అర్హులకే చేర్చేలా కృషి చేస్తానని సావిత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పంట సాగుచేసిన ప్రతి రైతుకు రైతు భరోసా

- రైతు భరోసాపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం
- రైతు భరోసా క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం

హైదరాబాద్: పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని క్యాబినెట్ సబ్ కమిటీ సూత్రప్రాయంగా అభిప్రాయపడింది. ఈ అభిప్రాయాన్ని క్యాబినెట్ ముందు ఉంచాలని నిర్ణయించినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న రైతు భరోసా పై ముందుగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం.

ఈనెల 5, 6, 7 తేదీల్లో గ్రామ సభలు నిర్వహించి రైతు భరోసాపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అభిప్రాయపడినట్టు తెలిసింది. ఒక మండలాన్ని మూడు విభాగాలుగా చేసి 5, 6, 7 తేదీల్లో ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభలు నిర్వహించి రైతు భరోసా కోసం దరఖాస్తులు ఆహ్వానించాలని అభిప్రాయ పడినట్టు తెలిసింది. రైతు భరోసాపై సబ్ కమిటీ తన అభిప్రాయాలను క్యాబినెట్ ముందు పెట్టనుంది.

## 2024 ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో

# రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు!

- ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

అమరావతి, మహానాడు: 2024 ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడం ద్వారా దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో ఏపీ ట్రాన్స్కో, ఏపీ జెన్కో ఆధ్వర్యంలో రూపొందించిన 2025 డైరీ, క్యాలెండర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ , ఏపీ జెన్కో ఎండీ కె.వి.యన్.చక్రధర్ బాబుతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విజనరీ లీడర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా అధిక విద్యుత్ ఉత్పత్తి కోసం, వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు, విద్యుత్ సంస్థల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏపీ జెన్కో, ఏపీ ట్రాన్స్కో కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభా



కాంక్షలు తెలిపారు.

రాబోయే కాలంలో ఏపీ ట్రాన్స్కో రూ.15,729 కోట్ల విలువైన ప్రాజెక్టులను అమలు చేస్తుందని, దీని ద్వారా 71 సబ్ స్టేషన్లు, 16,507 ఎంవీఏ ట్రాన్స్ఫర్మేషన్ సామర్థ్యం, 4696 సీకేఎం టాన్స్మిషన్ లైన్స్ ను జోడిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీట్రాన్స్కో డైరెక్టర్ ఏకేవీ భాస్కర్, ఏపీజెన్కో డైరెక్టర్ హైడెల్/ఎఫ్ఏసి ఎం.సుజయ్ కుమార్, డైరెక్టర్ థర్మల్/ఎఫ్ఏసి పి.అశోక్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ హెచ్ఆర్/ఎఫ్ఏసి పి.నవీన్ గౌతమ్, ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో చీఫ్ ఇంజనీర్లు, సీజీఎంలు పాల్గొన్నారు.

# అమెరికాలో విజృంభిస్తున్న నోరో వైరస్

- అధికారుల వార్నింగ్ బెల్స్.




అమెరికాలో నోరో వైరస్ విజృంభిస్తోంది. డిసెంబర్ మొదటి వారంలో 91 కొత్త కేసులు నమోదు కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైరస్ వ్యాప్తిని అడ్డుకోవాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ నుండి వచ్చిన కొత్త డేటా ప్రకారం, నోరో వైరస్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. నవంబరు మొదటి వారంలో 69 కేసులు నమోదు కాగా, డిసెంబర్ తొలివారంలో ఈ సంఖ్య 91కి పెరిగింది. వాంతులు, విరేచనాలకు కారణమయ్యే అంటు వ్యాధి వైరస్ పెరుగుదలపై ఆరోగ్య అధికారులలో ఆందోళన మొదలైంది.

### నోరో వైరస్ అంటే ఏమిటి?

నోరోవైరస్. దీన్నే కడుపు ఫ్లూ లేదా కడుపు బగ్ అని పిలుస్తారు. జీర్ణకోశానికి సోకే ఈ వ్యాధి వాంతులు, విరేచనాలు కలిగించి రోగులను డీహైడ్రేట్ చేసి మరిన్ని ఆరోగ్య సమస్యల బారిన పడేస్తుంది. వాంతులు, విరేచనాలతో మొదలై కడుపు లేదా ప్రేగులలో మంటకు దారితీస్తుంది. ఈ పరిస్థితిని అక్యూట్ గ్యాస్ట్రోఎంటెరిటిస్ అంటారు. చాలా మంది వ్యక్తులు 1-3 రోజుల్లో కోలుకుంటారు. కానీ వ్యాప్తి బాగా ఉంటుంది. నోరో వైరస్ సోకిన వారి నుంచీ ఇది నేరుగా సోకే అవకాశముంది.

లక్షణాలు వైరస్ సోకిన సాధారణంగా 12 -48 గంటల తర్వాత కనిపిస్తాయి. అతిసారం, వాంతులు, వికారం, కడుపు నొప్పి, జ్వరం, తలనొప్పి బాడీ నొప్పులు ఉంటాయి. మూత్రం సరిగారాకపోవడం, నోరు పొడిబారడం, కళ్లు తిరగడం, అసాధారణమైన నిద్ర లేదా గందరగోళం లాంటి లక్షణాలుంటాయి. వైరస్ సోకిన రెండు రోజులపాటు తీవ్రత అధికంగా ఉంటుంది. తర్వాత తగ్గుముఖం పడుతుంది. నోరో వైరస్ ప్రధానంగా జీర్ణ కోశాన్ని ప్రభావితం చేస్తుంది. జీర్ణాశయం, తర్వాత కొనసాగింపుగా ఉండే పేగులపై అటాక్ చేస్తుంది. అందుకే ఇది సోకగానే కడుపులో మంట, వాంతి వచ్చేట్టు, కడుపులో తిప్పినట్టూ అవుతుంది. అనారోగ్యంతో ఉన్నవారు, పిల్లలు, సీనియర్ సిటిజన్స్లో ఈ కేసులు ఎక్కువగా కనిపిస్తాయి.

### నివారణ, చికిత్స

నోరోవైరస్ అంటువ్యాధి కనుక ఈ వైరస్ వ్యాప్తికి పరిశుభ్రంగా ఉండటమే పెద్ద చికిత్స. ఆల్కహాల్ బేస్డ్ లిక్విడ్స్ కరోనా వైరస్ను చంపినట్టు నోరో వైరస్ను చంపలేవు. ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా సబ్బు, నీటితో కడుక్కోవాలి. టాయిలెట్ యూజ్ చేసిన తర్వాత కూడా సబ్బుతో కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోవాలి. క్లోరినేట్ చేసిన నీటిని వినియోగించుకోవాలి. ఎప్పటికప్పుడు ఉపరితలాలను శుభ్రం చేసుకోవాలి. పండ్లు, కూరగాయలను కడగాలి. బట్టలను కూడా వేడి నీటితో ఉతకడం మంచిది. కాచి చల్లార్చిన నీటినే తాగడానికి వినియోగించాలి. హైడ్రేటెడ్గా ఉండేందుకు ఇంట్లోనే ఉండి, విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి తీవ్రతను బట్టి IV ఫ్లూయిడ్స్ తీసుకోవాల్సి ఉంటుంది. చాలా మంది వ్యక్తులు తదుపరి చికిత్స తీసుకోవలసిన అవసరం లేకుండా కొన్ని రోజుల వ్యవధిలో కోలుకుంటారు

# బంగారంతో దుబాయ్లో తయారు చేసిన అద్భుతం

(వాసు)

ఎడారి దేశం దుబాయ్. అక్కడి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అక్కడి నిర్మాణాల జీవితకాలం తక్కువ. ఈ నేపథ్యంలో అక్కడ నిర్మాణ రంగానికి మంచి భవిష్యత్తు ఉంది. అందుకే తెలుగు రాష్ట్రాలతోపాటు భారత దేశం నుంచి ఏటా వేల మంది దుబాయ్ వెళ్తున్నారు. అక్కడ భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు.

మన రూపాయితో పోలిస్తే దుబాయి కరెన్సీ విలువ ఎక్కువగా ఉండడంతో అక్కడ పనిచేయడానికి వెళ్తున్నారు. ఇదిలా ఉంటే.. దుబాయి అనేక చారిత్రక నిర్మాణాలకు ప్రసిద్ధి. అద్భుతమైన మసీదుల నిర్మాణం ఇక్కడ కనిపిస్తుంది. ఇక ప్రపంచంలోనే ఎత్తయిన బుర్జ్ ఖలీఫా భవనం ఇక్కడే ఉంది. తాజాగా దుబాయ్ మరో అద్భుత నిర్మానం పూర్తి చేసింది.

గోల్డెన్ ఫొటో ఫ్రేమ్ పేరుతో పూర్తిగా బంగారం కోటింగ్తో నిర్మింన కట్టడం పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఇది వాస్తవానికి ఒక పెద్ద గోల్డెన్ ఫోటో ఫ్రేమ్ (ఫోటో ఫ్రేమ్ ఆకారంలో ఒక భవనం). దుబాయ్ ప్రసిద్ధ గుర్తింపు చిహ్నంగా మారింది. దుబాయ్లోని జాబెల్ అలీ ప్రాంతంలో దీనిని నిర్మించారు. దుబాయ్ నగరాన్ని ఒక 'ఫ్రేమ్' ద్వారా చూపించే విధంగా డిజైన్ చేయబడింది.

ఈ నిర్మాణం ప్రధానంగా పర్యాటకులను ఆకర్షించడానికి, దుబాయ్ నగరపు అద్భుతమైన దృశ్యాలను ప్రజలకు చూపించడానికి ఉద్దేశించబడింది. ఇందులో ప్రత్యేకమైన గాలరీలు, వీక్షణ వేదికలు, మ్యూజియంలు ఉన్నాయి, ఇవి దుబాయ్ యొక్క చరిత్ర, అభివృద్ధి మరియు పర్యాటక ప్రదేశాలను ప్రదర్శించేందుకు ఉపయోగిస్తారు. దుబాయ్కి ఐకానిక్గా నిలిచింది. గోల్డెన్ మెటల్ ఫ్రేం. ఇది దుబాయ్ రాజు పుట్టిన రోజు కానుకగా నిర్మించారు. దీనిని నిర్మించడానికి నాలుగేళ్లు పట్టింది. ఇందుకు 300 మిలియన్ డాలర్లు ఖర్చయింది. ఇక దీని నిర్మాణానికి 46 వేల కిలోల బంగారం ఉపయోగించారు. 9,900 స్వైర్ మీటర్ల ఎఫ్ఎస్ఐ ఉంటుంది. సూర్యకాంతికి ఈ ఫ్రేం రంగులు మారుతుంది. బంగారం ధగధగ మెరుస్తుంది.

భవనంపై నడుస్తున్నపుడు కింద ఉన్న నగరం మొత్తం కనిపిస్తుంది. పై భాగంలో పూర్తిగా అద్దంతో నిర్మించారు. ఈ అద్దాన్ని హై ప్యూరిటీ క్రిస్టల్తో తయారు చేశారు. భవనం పైన ఉన్నపుడు గాల్లో తేలుతున్నట్లుగా ఉంటుంది. పూర్తిగా 24 క్యారెట్ల బంగారంతో ఫ్రేమ్ను అలంకరించారు, ఇవి దుబాయ్ యొక్క సంపదను ప్రతిబింబిస్తాయి. భవనంపై ప్రత్యేకమైన అల్యుమినియం మరియు గ్లాస్ ప్యానల్స్ ఉపయోగించి బాహ్య భాగాన్ని రూపకల్పన చేశారు. ఫ్రేమ్ యొక్క గ్లాస్ ప్యానల్స్ ద్వారా పర్యాటకులు నగర దృశ్యాన్ని సులభంగా చూడగలుగుతారు.



దుబాయ్ గోల్డెన్ ఫ్రేమ్, సుమారు 150 మీటర్ల ఎత్తుతో ఉంటుంది. మొత్తం నిర్మాణం రెండు భారీ గోల్డెన్ ఫ్రేమ్లతో రూపొందించబడింది, ఒకటి వడివాడిగా, మరొకటి లాంబారగా ఉంటుంది, ఇవి ఎడమ మరియు కుడి వైపుగా నిలబడతాయి. దుబాయ్ గోల్డెన్ ఫ్రేమ్ 2018లో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. పర్యాటకులు గోల్డెన్ ఫ్రేమ్ పై చక్కని వీక్షణ గాలరీల ద్వారా దుబాయ్ నగరాన్ని పటించిన బంగారు రంగులో చూడవచ్చు. ఆల్కోట్ అవుట్లుక్లు రెండు వైపులా విస్తరించి, దుబాయ్ యొక్క పాత మరియు కొత్త భాగాలను చూసేందుకు అవకాశం ఇస్తాయి.

ప్రధాన ఆకర్షణ.. ఈ నిర్మాణం దుబాయ్ నగరపు ఇంత కాలం చరిత్రను మరియు అనేక విశేషాలను పరిచయం చేయడం, అలాగే దుబాయ్ యొక్క ఆధునిక వాస్తుశిల్పాన్ని అద్భుతంగా ప్రతిబింబించడం. ఈ భవనాన్ని ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేక పర్యాటక కేంద్రంగా మారుస్తుంది. ఈ భవనంలో బాహ్య భాగం తాత్కాలిక అద్భుతాలను సృష్టించే పరికరాలను కలిగి ఉంటుంది. ప్రత్యేకమైన ఆకృతి, అలంకరణతో నిర్మించిన ఈ గోల్డెన్ ఫ్రేమ్ దుబాయ్ నగరంలో ప్రసిద్ధి చెందింది. చరిత్రను, ఆధునికతను చాటిన అద్భుతమైన ఆర్కిటెక్చర్ను ప్రదర్శిస్తుంది.

## రేవంత్ సంపాదనలో

# రవ్వంత కాదు.. కొండంత మారారు

- ఏడు తరాలు తిన్నా తరగని ఆస్థిని రేవంత్ ఇప్పటికే పోగు చేసుకున్నారు
- మెట్రో తాజా ప్రతిపాదనలు బీఆర్ఎస్ సాధించిన విజయం
- ఎలివేటెడ్ కారిడార్ కు సీఎం రేవంత్ శంఖుస్థాపన చేసినా ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదు
- శామీర్పేట, మేడ్చల్ వరకు మెట్రో విస్తరణ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారో చెప్పాలి
- ఎమ్మెల్యేలు కె .పి .వివేకానంద ,మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్




హైదరాబాద్: మెట్రో ప్రాజెక్టును శామీర్ పేట ,మేడ్చల్ వరకు విస్తరిస్తామని నిన్న సీఎం రేవంత్ రెడ్డి ఓ ప్రకటన చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం మెట్రో మూడో దశ విస్తరణకు సంబంధించి నిర్ణయం తీసుకుంది. కన్సల్టెంట్ ను కూడా కేసీఆర్ ప్రభుత్వం నియమించింది.

రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చి రాగానే కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలని మెట్రో విస్తరణ ప్రాజెక్టు ను రద్దు చేశారు. ఏడాదిగా రేవంత్ నిర్ణయాలన్నీ తిరోగమన చర్యలే. తెలంగాణ అభివృద్ధిని కుంటుపడేలా చేశారు. ఏడాది గా మెట్రో పై కాలయాపన చేసి నిన్న కేసీఆర్ ప్రభుత్వం లో తీసుకున్న నిర్ణయాన్నే ప్రకటించారు. హైదరాబాద్ ను వరల్డ్ క్లాస్ సిటీ గా మార్చేందుకు కే టీ ఆర్ రోడ్ మ్యాప్ ను తయారు చేశారు.

ఏడాదిగా కేసీఆర్ హయం లో తీసుకున్న నిర్ణయాలు అమలు చేసి ఉంటె తెలంగాణ పురోగమన దిశలో ఉండేది. అన్ని వ్యవస్థలను రేవంత్ ధ్వంసం చేశారు. కేవలం తన అహం తో రేవంత్ కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టు లను ఆపారు. నిన్న కాంగ్రెస్ నేతలతో తాను మారిన మనిషినని రేవంత్ చెప్పినట్టు వార్తలు వచ్చాయి. అంటే ఏడాది కాలం లో తన చర్యలు తప్పు అని రేవంత్ ఒప్పుకుంటున్నారు.

కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి కి వేసుకున్న రోడ్ మ్యాప్ ను రేవంత్ అమలు చేయక తప్పదు. మెట్రో తాజా ప్రతిపాదనలు బీ ఆర్ ఎస్ సాధించిన విజయం. హైదరాబాద్ ఉత్తరం లో మెట్రో ప్రాజెక్టును విస్తరించాలని ప్రజలు చేసిన ఉద్యమానికి సీఎం మెడలు వంచక తప్పలేదు. రాయదుర్గ్ నుంచి శంషాబాద్ వరకు మెట్రో విస్తరణకు కూడా రేవంత్ పూనుకోవాలి.

పది లక్షల మంది ఐటీ ఉద్యోగులున్న ప్రాంతం లో మెట్రో విస్తరణ గురించి ఎందుకు ఆలోచించరు ? జే బీ ఎస్ నుంచి శామీర్ పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ కు సీఎం రేవంత్ శంఖుస్థాపన చేసినా, ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదు. శామీర్ పేట ,మేడ్చల్ వరకు మెట్రో విస్తరణ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారో చెప్పాలి.

కేంద్రం నుంచి సాయం వస్తేనే పనులు చేపడతామని అనడం సరికాదు. కేసీఆర్ హాయంలో పెద్ద ప్రాజెక్టులెన్నో రాష్ట్ర సొంత నిధులతో పూర్తి అయ్యాయి. హైదరాబాద్ ఉత్తరాది మెట్రో పనులను ద్వితీయ ప్రాధాన్యతలో చేర్చడం సరికాదు.వెంటనే మొదటి ప్రాధాన్యతలో చేర్చాలి. మెట్రో ,ఫార్మా ,హైడ్రా ,హైదరాబాద్ కు తాగునీరు వంటి అంశాల్లో సీఎం రేవంత్ తిరోగమన చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

రేవంత్ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెట్రో విస్తరణ పనులు మొదలు కాకపోతే బీఆర్ ఎస్ తరపున పోరాటం చేస్తాం. మేడ్చల్, శామీర్పేటలకు మెట్రో రైలు ప్రాజెక్టు అనేది కేసీఆర్ హాయంలో తీసుకున్న నిర్ణయం. వెంటనే ప్రథమ ప్రాధాన్యత క్రమంలో ఈ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టాలి. ఏడాదిలో రేవంత్ తుగ్లక్ నిర్ణయాలెన్నో తీసుకున్నారు. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ వివిధ వర్గాలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు. 400 రోజుల్లో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు. అరాచక పాలన రాష్ట్రం లో నడుస్తోంది. కేసీఆర్ హాయం లో తీసుకున్న నిర్ణయాలను మొదట్లో రేవంత్ రద్దు చేసి ఏడాది తర్వాత మళ్ళీ వాటినే అమలు చేస్తున్నారు.

మెట్రో, ఫార్మా ప్రాజెక్టులపై రేవంత్తీరు తుగ్లక్ను మరిపిస్తోంది. మూసీపై ,హైదరాబాద్కు తాగునీరు లాంటి అంశాల్లో కూడా రేవంత్ తుగ్లక్ లాగా పూటకో వైఖరి తో వెళ్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల పై కూడా రేవంత్ వైఖరి ఒకేలా లేదు. జేబీఎస్ నుంచి తూము కుంట ,పారడైస్ నుంచి కండ్ల కోయ వరకు మెట్రో విస్తరణ పనులు కేసీఆర్ హయం లో ప్రతిపాదించినవే ..కొన్ని కిలోమీటర్ల వరకు మార్గాన్ని పొడగించి రేవంత్ గొప్పలు చెప్పుకుంటున్నారు.

ఏడాది లో లక్షా 37 వేల కోట్ల అప్పు చేసి ఒక్క పెద్ద ప్రాజెక్టునైనా కట్టారా? ఒక్క కొత్త సంక్షేమ పథకమైనా తెచ్చారా ? ఏడాదిలో గురుకులాల్లో 56 మంది విద్యార్థులు మరణించారు. లగ చర్లలో లంబాడాలపై ,అశోక్ నగర్ లో నిరుద్యోగుల పై లాఠీలు విరగడం తప్ప రేవంత్ ప్రభుత్వం ఏమీ సాధించింది.

రేవంత్ సంపాదనలో రవ్వంత కాదు కొండంత గా మారారు. ఏడు తరాలు తిన్నా తరగని ఆస్థిని రేవంత్ ఇప్పటికే పోగు చేసుకున్నారు. ఇప్పటికైనా రేవంత్ కక్ష పూరిత విధానాలు మార్చుకోవాలి. తెలంగాణ లో దివాళా పరిస్థితులు నెలకొన్నాయి. రేవంత్ కు సొంత సంపాదన పై ఉన్న శ్రద్ధ ప్రజల పైన లేదు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు లో అవినీతి అన్నారు. దాన్ని ఇటీవలే ప్రారంభించారు. హైడ్రా తో పేదల ఇండ్లు కూల్చే పనులు ఆపాలి. అదానీ తో కుదుర్చుకున్న ఒప్పందాలు రద్దు చేసుకోవాలి. కొత్త సంవత్సరం లోనైనా ప్రజలకు మేలు చేకూర్చేలా నిర్ణయాలు ఉండాలి.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, జనవరి 2025

# 4 'సీ'లు జీవితాన్ని మారుస్తాయి..

- 'యువ సమ్మేళనం'లో నార్కిటిక్ సెంటర్ ఏడీజీ రవికుమార్

**విశాఖపట్నం, మహానాడు:** ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతే ఆ ప్రభావం ప్రగతి మీద పడుతుందని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ టాక్సెస్ కస్టమ్స్ అండ్ నార్కోటిక్ ట్రైనింగ్ సెంటర్ ఎడిషనల్ డైరెక్టర్ జనరల్ ఈ. రవి కిరణ్ అన్నారు. ప్రశ్నించడం అనేది ప్రతి ఒక్కరూ అలవర్చు కోవాలని చెప్పారు. క్రిటికల్ థింకింగ్, క్రియేటివిటీ, కమ్యూని కేషన్, కొలాబరేషన్ ఈ నాలుగు 'సీ'లు జీవితాన్ని మారుస్తాయని ఆయన యువతకు పిలుపు నిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర(మై భారత్) చేపట్టిన అంతర్ జిల్లాల యువ సమ్మేళనం యూత్ హాస్టల్స్‌లో గురువారం ప్రారంభమైంది. కడప జిల్లా నుంచి 27 మంది యువతీయువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన రవికిరణ్ మాట్లాడారు.

నేటి మానవుడు ప్రకృతిని వినాశనం చేస్తూ ప్రగతికి అవ రోధం కలిగిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతితో కలిసిజీవించి నప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. సభకు అధ్యక్షత వహించిన నెహ్రూ యువ కేంద్ర(ఎన్‌వైకే) సంఘటన్ డిప్యూటీ డైరెక్టర్ గొర్లి మహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్‌వైకే దేశవ్యాప్తంగా పలు సమ్మేళనలను నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా కడప నుండి 27 మంది యువతీయువకులు ఇక్కడికి వచ్చారని, గత నెల చివరివారంలో విశాఖపట్నం నుండి 27 మంది యువతీయువకులు కడప వెళ్లారని చెప్పారు. ఈ కార్యక్రమం యువతకి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్, ఇండియా జర్నలిజం స్కూల్ వైస్ చైర్మన్ ఎన్.నాగేశ్వరరావు మాట్లాడుతూ విశాఖపట్నం మినీ భారత్‌గా పిలవబడుతుందన్నారు. ఇక్కడ విభిన్న సంస్కృ




తులు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కలిగిన ప్రజలు జీవిస్తున్నారని అవన్నీ తెలుసుకునే అవకాశం రావడం గొప్ప విషయం అన్నారు. విశాఖపట్నం సంప్రదాయాలు వాటి గురించి యువత తెలుసుకోవాలని చెప్పారు.

తూనికలు కొలతలు శాఖ ఉప నియంత్రణ అధికారి థామస్ రవికుమార్, మిస్సెస్ ఏ.వి.ఎన్.కళాశాల ప్రిన్సిపల్ ఎం.సింహాద్రి నాయుడు, సెయింట్ జోసెఫ్ ఉమెన్స్ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి, ఆర్.టి.ఐ అమలు కమిటీ సభ్యులు కాంట్రేగుల వెంకటరమణ మాట్లాడారు. అల్లం రాంప్రసాద్ స్వాగతంతో మొదలైన ఈ కార్యక్రమంలో ఎకౌంట్స్ ఆఫీసర్ పృథ్వి, ప్రసన్న, జేమ్స్ జ్ఞాన్ దీప్ పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి కలిసి పనిచేద్దాం..

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పిలుపు

**అమరావతి:** రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కలిసి పనిచేద్దామని ఉద్యోగులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను కలిసి పలు ఉద్యోగ సంఘ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించడానికి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో ఉద్యోగులు తీవ్ర వేధింపులకు గురయ్యా రన్నారు. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులు సైతం అందలేదన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి, జైలు పాలు చేశారన్నారు. చివరికి జీతాలు, పెన్షన్లు సైతం సకాలంలో వచ్చిన సందర్భం లేదన్నారు.

ఇటువంటి సమయంలో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి ఉద్యోగులు అండగా నిలిచారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, అధికారంలోకి రాగానే ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం గాడి తప్పిన రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి సీఎం చంద్రబాబునాయుడు రేయిం బవళ్లు కృషి చేస్తున్నారన్నారు.

ఆయనకు అండగా నిలిచి, రాష్ట్రాభివృద్ధికి ఉద్యోగులు,



ప్రజాప్రతినిధులు కలిసి పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ ప్రతినిధులు బొప్పరాజు వెంకటేశ్వరరావు, ఇతర ఉద్యోగ సంఘ నాయకులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రికి శుభాకాంక్షల వెల్లువ

నూతన సవంత్సరం సందర్భంగా పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకటి వెంకటగురుమూర్తి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డూండి రాకేశ్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, చేనేత, జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, కమిషనర్ రేఖారాణి, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్య కుమారి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# న్యాయ వ్యవస్థలో కూడా సామాజిక న్యాయం పాటించాల్సిందే

- పూర్తి స్థాయిలో జడ్జీలను నియమిస్తే దళిత గిరిజన వర్గాలకు న్యాయం
- మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్

**హైదరాబాద్:** నేటికి సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్ సభ లో వేసిన ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపా. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. తెలంగాణ హై కోర్టు కు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా ఎపుడూ 23 మంది కి మించి భర్తీ చేయడం లేదు.

తెలంగాణ జడ్జీల్లో ఎస్సీ ,ఎస్టీ లకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు పూర్తి స్థాయిలో జడ్జీలను నియమిస్తే దళిత గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది. కేసీఆర్ హయం లోనే మేము పార్లమెంటు లో ఒత్తిడి చేసిన ఫలితంగా హై కోర్టు జడ్జీల సంఖ్యను 42 కు పెంచారు.

హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది. జడ్జీలు పూర్తి స్థాయిలో ఉంటె తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జీల నియ మాకానికి చర్యలు చేపట్టాలి. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హై కోర్టులో నలుగురు జడ్జీలు ఉన్నారు.

జడ్జీలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణ కు కూడా న్యాయం జరుగుతుంది. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వేస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో jbs నుంచి శామీర్ పేటకు డబుల్ డెక్ ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేయాలి.

# అది అక్రమ గోడౌన్?

- నిర్మాణాన్ని తనిఖీ చేసిన మైన్స్ అధికారులు
- ముదిరిన 'బియ్యం' కేసు

**మచిలీపట్నం, మహానాడు:** రేషన్ బియ్యం మాయం కేసులో మైన్స్ అధికారులు ప్రవేశించారు. పొట్లపాలెంలో గ్రామంలో ఉన్న పేర్ని నానికి చెందిన గొడౌన్ ను పరిశీలించారు. గోడౌన్ నిర్మాణ సమయంలో ఎటువంటి సీనరేజీ చెల్లించకుండా బుసక తోలి మెరక చేశారని మైనింగ్ అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు దర్యాప్తునకు ఉపక్రమించారు. సర్వే నెంబర్ 89/2, 92/1లలో 60వేల క్యూబిక్ మీటర్ల బుసకను గోడౌన్ స్థలం మెరకకు వినియోగించారని ఫిర్యాదు అందింది. ఇటీవల గోడౌన్ లో 7557 బస్తాల రేషన్ బియ్యం మాయంపై ఇప్పటికే కేసు నమోదు అయిన విషయం పాఠకులకు విదితమే.



ఈ కేసులో ఎ1గా పేర్ని జయసుధ, ఎ6గా ఉన్న పేర్ని నాని ఉన్నారు. ఓ పక్క రేషన్ బియ్యం మాయంపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతుండగా, మరోవైపు గోడౌన్ నిర్మాణంలోనూ అనేక అక్రమాలకు పాల్పడ్డారని పెద్ద ఎత్తున వస్తున్న విమర్శల నేపథ్యంలో మైన్స్ అధికారులు ఎంట్రీ ఇచ్చారు. ప్రభుత్వ భూముల్లో మట్టి, బుసకను పెద్ద ఎత్తున తవ్వి గోడౌన్ నిర్మాణానికి వినియోగించారని ఆరోపణలు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో మైనింగ్ ఏజీ కొండారెడ్డి విచ్చేశారు. అయితే, గోడౌన్‌కు తాళాలు వేసి ఉండటంతో బయటే ఉండి ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.

# అగ్ని బాధితులను ఆదుకోవడం అభినందనీయం

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుని, ఇళ్ళు కట్టించి ఇచ్చిన శాంతి ఆశ్రమ ట్రస్ట్ ను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అభినందించారు. మండలంలోని విఠం రాజు పల్లి ఎస్సీ కాలనీలో పూజ శ్రీ హిమాలయ గురువుల ఆశీస్సులతో శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు అగ్ని బాధ్యత పేదల గృహాలను గురువారం ఆయన ప్రారంభించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అగ్నిప్రమాదంలో ఇళ్ళు కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకోకుండా అన్యాయం చేసింద న్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున



రావు, నాగ శ్రీను రాయల్, డాల్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల స్థలం కొట్టేసిన వైసీపీ భూ కబ్జాదారులు!

- పొలం అమ్ముతామని డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా బెదిరింపులు
- ఇంటిని తగల బెట్టారిని పోలీస్ స్టేషన్ వెళ్లిన బాధితులు.. బాధితులపైనే కేసు పెట్టిన పోలీసులు

**మంగళగిరి, మహానాడు:** పల్నాడు జిల్లా గురజాలకు చెందిన ఆనందరావు విజ్ఞప్తి చేస్తూ..1992లో వికలాంగులు, దివ్యాం గులకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వంలో కబ్జా చేశారని.. తమను చంపేస్తామని బెదిరించి తమ స్థలాన్ని లాక్కున్నారని.. భిక్షాటనతో బతుకుతున్నామని తెలిపారు. తమ



స్థలం కొట్టేసిన వైసీపీ భూ కబ్జాదారులపై చర్యలు తీసుకొని తమ స్థలం తమకు ఇప్పించాలని మంగళగిరి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు రాజ్యసభ మాజీ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణలకు అర్జీ ఇచ్చి వేడుకున్నారు.

- పెదకాకాణి మండలం నంబూరులో ఉన్న తన పొలం అమ్మకానికి మహేశ్వరెడ్డి అనే వ్యక్తి తమ వద్ద నుండి రూ. 12 లక్షలు అడ్వాన్స్‌గా డబ్బులు తీసుకున్నారని.. మిగిలిన డబ్బులు తీసుకెళ్లి పొలం అగ్రిమెంట్ చేయమంటే చేయ కుండా తమను ఇబ్బంది పెడుతున్నారని.. అతనిపై చర్యలు



తీసుకొని పొలాన్ని అగ్రిమెంట్ చేసేలా చూడాలని గుంటూరు జిల్లా, తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామా నికి చెందిన పల్లా వెంకటేశ్వరరావు గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేరు.
- చిత్తూరు జిల్లా సదుం మండలం చెరుకువారిపల్లి గ్రామానికి చెందిన రెడ్డప్పరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. గత వైసీపీ ప్రభుత్వంలో తమ పొలంలో ఉన్న ఇంటిని అందులో ఉన్న సామన్లను పూర్తిగా తగలబెట్టారని దీనిపై నిందితుల మీద పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే పోలీసులు తమ ఫిర్యాదును తీసుకోకుండా తగలబెట్టినవారికి వత్తాసుగా తమపైనే తిరిగి కేసుపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపి అసలు నిందితులకు శిక్షపడేలా చేసి వారికి సహకరించిన పోలీసులను సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.
- గుంటూరులో తాను కొనుగోలు చేసిన స్థలాన్ని అక్రమంగా మరొకరి పేరుమీదకు మార్చారని.. ఈ అక్రమానికి ఒడిగట్టిన మోసగాళ్లపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని సికింద్రాబాద్‌కు చెందిన చీకటి నవీన్ అనే వ్యక్తి గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విన్నపించాడు.
- గుంటూరు జిల్లా, రెడ్డిపాలెంకు చెందిన పోకా నాగేంద్రమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తాము ప్రకాశం జిల్లా పొదిలిమండలంలో అంభవరపు నారాయనరెడ్డి అనే వ్యక్తి వద్ద నాలుగు ఎకరాలు పొలం కొనుగోలు చేశామని రెండు ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసి మిగిలిన భూమిని రిజిస్టర్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని.. తమకు మిగిలిన డబ్బులు ఇవ్వకుండా భూమి రిజిస్టర్ చేయకుండా ఉన్నారని.. దయ చేసి సమస్యను పరిష్కరించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీంతో నేతలు స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.
- గత పాలకులవలే, ఆ ప్రభుత్వంలో ఉన్న అధికారుల నిర్లక్ష్యంతో కానిస్టేబుల్ అభ్యర్థుల నియామానికి పెట్టిన





పరీక్షా ప్రశ్నా పత్రంలో తప్పులు ఉన్నాయని.. దాంతో ఈవెంట్స్ కు క్వాలిఫై అవ్వాల్సిన అభ్యర్థులకు మార్కులు తగ్గి పరీక్షలో అన్ క్వాలిఫై అవ్వడంతో ఈవెంట్స్ కు వెళ్లే ఛాన్స్ మిస్ అయ్యిందని.. ఈ విషయాన్ని ఎన్నిసార్లు వైసీపీ నేతలకు చెప్పడానికి వెళ్లినా వారు తమ గేటు కూడా



దాటనిచ్చే వారు కాదని.. ఇదే తమకు చివరి అవకాశ మని.. ఇప్పటికే వయసు దాటిపోతుందని దయ చేసి గత ప్రభుత్వంలో జరిగిన తప్పును సరిచేసి తమకు కానిస్టేబుల్ నియామకాల్లో ఈవెంట్స్‌లో పాల్గొనే అవకాశం కల్పించి కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని పలువురు అభ్యర్థులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

5
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 03, జనవరి 2025

## రేవంత్ పాన్ ఇండియా సీఎం

### - ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్: పాన్ ఇండియా సినీ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌తో రేవంత్ రెడ్డి, పాన్ ఇండియా సీఎం అయ్యారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆర్ఆర్ఆర్ రూ. 7 వేల కోట్ల ప్రాజెక్ట్. కానీ, ఆ ప్రాజెక్ట్ లో రూ. 12 వేల కోట్ల అవినీతి జరగబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంటున్నారని చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. దోచుకుని దాచుకునే అలవాటు కాంగ్రెస్ కు లేదని చెప్పారు. కేటీఆర్‌ను భయం వెంటాడుతోందనే విషయం ఆయన మాటలు చూస్తే తెలిసిపోతుందని అన్నారు.

ఫార్ములా ఈ-కార్ కేసుపై కేటీఆర్ రోజుకొక స్టేట్మెంట్ ఇస్తున్నారని చామల దుయ్యబట్టారు. రూ. 56 కోట్లు బదిలీ చేసింది నిజమంట. రూపాయి అవినీతి కూడా లేదని అంట. రూపాయి బదిలీ కూడా జరగలేదని అంటారు. డబ్బులు బదిలీ చేయాలని అరవింద్ కుమార్ కి తానే చెప్పానని అంటారు. ఆ తర్వాత తనకేం సంబంధమని అంటారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ తప్పు చేయకపోతే నిర్దోషి అని నిరూపించుకోవాలని అన్నారు.

# రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేకి

- రైతు భరోసాకు షరతులు పెట్టడమేంటి ?
- బేషరతుగా నిబంధనలు లేకుండా రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలి
- దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవ్వండి
- బోధన్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్: రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత... ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.

కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు



పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు.

కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు.

రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి... ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు.

ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.'

## బోరుగడ్డ అనిల్‌కు హైకోర్టులో చుక్కెదురు



అమరావతి, మహానాడు: రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. నిందితుడు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా? అని వ్యాఖ్యానించింది. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. పిటిషనర్‌కు పూర్వ నేర చరిత్ర ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు. అనుచిత పోస్టుల వ్యవహారంలో నమోదైన రెండు కేసుల్లో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని చెప్పారు.

## ఏపిల్ పండ్లచాటున మద్యం వ్యాపారం!

- ముగ్గురు నిందితుల అరెస్టు

గుంటూరు, మహానాడు: మినీ లారీలో ఏపిల్ పండ్ల చాటున చేస్తున్న పక్క రాష్ట్రాల మద్యం వ్యాపారం గుట్టు రట్టయింది. ముగ్గురు నిందితులను స్పెషల్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. మంగళగిరి మానస సరోవర్ వద్ద మాటు వేసి మినీ లారీని పట్టుకున్నారు. ప్రధాన నిందితులు పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం తుంగపాడు గ్రామానికి చెందిన బొడ్డపాటి బాలక్రిష్ణ, ముంద్రు మస్తాన్ రావు, అనపర్తి ఏసోబుని అరెస్ట్ చేశారు. చండీగఢ్, పంజాబ్ రాష్ట్రాల నుండి గతంలో అనేకసార్లు మినీ లారీలో మద్యం తెచ్చి అమ్మినట్టు ఉన్నతాధికారుల విచారణలో నిందితులు అంగీకరించారు.

## బాలింతకు టీడీపీ నాయకురాలు ఆర్థిక సాయం

దర్శి, మహానాడు: యశోద అనే బాలింతకు అవసరమయ్యే మందులు, దుస్తులు, ఆర్థిక సహాయాన్ని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి




లక్ష్మి గురువారం అందించారు. దర్శి మండలం, ఎర్రబనపల్లి గ్రామ పంచాయతీలోని, అగ్నిపురి ఎస్సీ కాలనీకి చెందిన గుంటూరు యశోద 108లో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఆ తల్లికూతురు స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. లక్ష్మి ఔదార్యానికి పలువురు అభినందించారు.

## పర్యాటకాభివృద్ధిలో చేనేతకు చేయూత!

- మంత్రి సవితకు పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్ హామీ

అమరావతి: పర్యాటకాభివృద్ధిలో భాగంగా పెద్ద ఎత్తున రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తున్న క్రమంలో అందులో భాగంగా హ్యాండ్ లూమ్ క్లస్టర్ ను అభివృద్ధి చేయాలని, హస్తకళలకు ప్రాచుర్యం కల్పించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కోరారు. గురువారం కేబినెట్ సమా వేశం సందర్భంగా రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ ను సచివాలయం రెండో బ్లాక్ మొదటి ఫ్లోర్‌లోని ఛాంబర్‌కు వెళ్లి మంత్రి సవిత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సవిత.. చేనేత, జౌళి శాఖకు సంబంధించిన కొన్ని ప్రతిపాదనలను ఆయన వివరించారు.



కూటమి ప్రభుత్వం నూతన పర్యాటక పాలసీ 2024-29 ప్రకటించిన నేపథ్యంలో తదనుగుణంగా రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తోంది. ఈ నేపథ్యంలో చేనేతకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు పర్యాటక శాఖతో కలిసి ముందుకు వెళ్లేందుకు సహకరించాలని మంత్రి సవిత కోరారు. ప్రధానంగా టూరిజం సర్క్యూట్ లలో భాగంగా సమీపంలోని హ్యాండ్ లూమ్ క్లస్టర్ ను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేగాక స్థానికంగా ఉండే హస్తకళలకు ప్రాచుర్యం కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ను కోరారు. తద్వారా నేతన్నలకు, హస్త కళాకారులకు అండగా నిలిచేందుకు ఉపకరిస్తుందన్నారు. అందుకు మంత్రి దుర్గేష్ సుముఖంగా స్పందించారు. హస్తకళలను, చేనేతను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో లేపాక్షి, ఆప్కో, చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగేందుకు తమ వంతు కృషి చేస్తామని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన వారిలో హ్యాండ్ లుమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. సునీత, ఐఏఎస్, చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, ఐఏఎస్, ఎండీ తదితరులు ఉన్నారు.



## ఢిల్లీలో ఖోఖో తొలి ప్రపంచ కప్ పండగ

- పోస్టర్‌ను ఆవిష్కరించిన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి, మహానాడు: భారత్ వేదికగా ఈ నెల 13-19వ తేదీల మధ్య ఖో ఖో ప్రపంచ కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో సచివాలయంలోని రవాణా, యువజన, క్రీడాల శాఖ మంత్రి వారి కార్యాలయంలో అద్దంకి మాజీ శాసన సభ్యుడు, రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ఛైర్మన్ బి.సీహెచ్ గరటయ్య అధ్వర్యంలో ఖో ఖో ప్రపంచ కప్ పోస్టర్ ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. దేశ రాజధానిలో ప్రపంచ కప్ నిర్వహిస్తుండటాన్ని మంత్రి ప్రశంసించారు. ఈ ఆట ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తుండటం చూసి ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

వారం రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో 21 పురుషుల, 20 మహిళల జట్లు పోటీపడతాయి. మొత్తం 24 దేశాల జట్లు భారత్‌కు విచ్చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖో ఖో అభిమానులకు ఈ ఆటలోని అనుభవాన్ని ఈ టోర్నమెంట్ అందించనుందని, ఆటగాళ్లందరికీ సమాన అవకాశాలను అందించడంపై దృష్టి సారిస్తోందని అందుకే, పురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన వేదికను ఏర్పాటు చేశామని ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


## 18 జాబ్ నోటిఫికేషన్లు!

- నిరుద్యోగులకు ముందే పలకరించిన సంక్రాంతి!

అమరావతి, మహానాడు: నిరుద్యోగులకు కూటమి సర్కార్ శుభవార్త చెప్పింది. ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఏపీపీఎస్సీ ద్వారా 'జాబ్ క్యాలెండర్' విడుదలకు చర్యలు తీసుకుంటోంది. ఈ జాబ్ క్యాలెండర్‌లో ఈ ఏడాది భర్తీ చేయనున్న కొత్త పోస్టుల వివరాలతోపాటు ఇప్పటికే విడుదల చేసిన 20 రకాల నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షల నిర్వహణ తేదీలు ప్రకటిస్తుంది. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది మొత్తం 866 పోస్టులను భర్తీ చేయనుంది. ఇందుకు సంబంధించి 18 రకాల నోటిఫికేషన్లు విడుదల చేయనుంది. అటవీ శాఖలోనే దాదాపు 814 పోస్టులు ఉన్నాయి. ఎస్సీ వర్గీకరణ అనంతరం ఈ నోటిఫికేషన్లు జారీ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. కొత్త నోటిఫికేషన్ల జారీకి అనుగుణంగా వాటి రాత పరీక్షల తేదీలు సైతం ఖరారు చేస్తారు.

వీటితోపాటు దివ్యాంగుల సంక్షేమశాఖలో వార్డెన్, గనుల శాఖ- రాయల్టీ ఇన్‌స్పెక్టర్, ఫ్యాక్టరీ సర్వీసెస్‌లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, బీసీ వెల్ఫేర్‌లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, జైళ్లశాఖలో జూనియర్ అసిస్టెంట్- టైపిస్టు, రవాణా శాఖలో ఏఎంవీఐ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్లు ఇస్తామని సర్కార్ తెలిపింది.

డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (పాఠశాల విద్యాశాఖ), ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్, ఎనలిస్టు గ్రేడ్-2 (పర్యావరణ శాఖ), అసిస్టెంట్ లైబ్రేరియన్ (ఎన్టీఆర్ వర్సిటీ), జూనియర్ అసిస్టెంట్ (ఎన్టీఆర్ వర్సిటీ), ఫారెస్ట్ రేంజి ఆఫీసర్, అసిస్టెంట్ డైరెక్టర్ (ఏపీ టౌన్ అండ్ కంట్రీప్లానింగ్), లైబ్రేరియన్ (ఆరోగ్యశాఖ), అసిస్టెంట్ ట్రైబల్ ఆఫీసర్, దివ్యాంగుల సంక్షేమ శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్, ఏపీ భూగర్భ నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ కెమిస్ట్, ఏపీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్ సర్వీసెస్‌లో అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఆర్థిక, గణాంకాల




శాఖ), ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్లు వెలువడిన సంగతి తెలిసిందే.

ఈ పోస్టులన్నింటికీ 2025 మార్చి చివరి నుంచి ఇదే ఏడాది జూన్ నెలాఖరులోగా పరీక్షలు నిర్వహించేలా తేదీలు ఖరారు చేస్తున్నారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను 2025 ఏప్రిల్ తర్వాత నిర్వహించే అవకాశం ఉంది. గ్రూప్-2 మెయిన్ పరీక్ష 2025 ఫిబ్రవరి 23న నిర్వహించనున్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్లకు రాతపరీక్షలను 2025 జూన్‌లో నిర్వహించే అవకాశం ఉంది.



గుంటూరు జిల్లాకు చెందిన చిరంజీవి మాత్రాపు జెస్సి రాజ్ (9వ తరగతి) రోలర్ స్కేటింగ్‌లో భారతదేశం తరుపున బంగారు పతకం సాధించిన సందర్భంగా దేశంలో అత్యున్నత ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కర్ -2025కు ఎన్నికై డిసెంబర్ 26న ఢిల్లీ రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ప్రశంసాపత్రం, మరియు మెడల్ సాధించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆశీర్వదించారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, జనవరి 2025



రంపచోడవరం నియోజకవర్గం, అడ్డతీగల మండలం నుంచి మూడు పంచాయతీల నుంచి 250 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ(టీడీపీ)లో చేరారు. వీరికి ఎమ్మెల్యే శిరీష దేవి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల టీడీపీ మండల నాయకులు బీర బాలయోగి, పార్టీ రంపచోడవరం ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, సలాది బాపురాజు, మాజీ సర్పంచ్ వై నిరంజనీ దేవి, కంభం కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## రామాయపట్నం వద్ద బీపీసీఎల్!

- దాదాపు 6 వేల ఎకరాలు అందించేందుకు అంగీకారం
- కంపెనీని నెల్లూరు తెచ్చేందుకు ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ
- రూ.96 వేల కోట్లతో పెట్టుబడితో ఏర్పాటు
- దీని ద్వారా వేలాదిమంది ఉపాధి అవకాశాలు
- కేబినెట్ నిర్ణయంపై ఎంపీ వేమిరెడ్డి హర్షం.. సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు



**అమరావతి, మహానాడు:** నెల్లూరు జిల్లా రామాయపట్నం సమీపంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బీపీసీఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కంపెనీ ఏర్పాటులో మరో కీలక ముందడుగు పడింది. ఇప్పటికే రామాయపట్నం కేంద్రంగా కంపెనీ ఏర్పాటు చేసేందుకు బీపీసీఎల్ యాజమాన్యం అంగీకరించగా.. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కేబినెట్ దీనిపై సుదీర్ఘంగా చర్చించింది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో 96 వేల కోట్లతో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బీపీసీఎల్ ఏర్పాటు కానుండటం జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమని, పారిశ్రామికంగా జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాను ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్న నెల్లూరు జిల్లాలో, తన హయాంలో ఇంత భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం చాలా గర్వకారణంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి, ఎంపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక చొరవ

బీపీసీఎల్ కంపెనీ జిల్లాలోని రామాయపట్నంలో ఏర్పాటు అయ్యేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిశారు. అలాగే రామాయపట్నం వద్ద కంపెనీ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించడంలో సక్సెస్ అయ్యారు. సీఎం చంద్రబాబుని కలిశారు. అలాగే బీపీసీఎల్ ప్రతినిధులతో ఢిల్లీలో చర్చించారు. ఇటు సీఎం చంద్రబాబు ఆశీసులు, అటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో నెల్లూరు జిల్లాకు బీపీసీఎల్ ప్లాంట్‌ను సాధించారు.

జిల్లా అభివృద్ధికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసిన ఎంపీ.. జిల్లాకు కావాల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలకు ఆయన పరిష్కారం చూపారు. జిల్లా వైద్య కళాశాలలో పీజీ సీట్లు సాధించడం మొదలు... ఈఎస్ఐసీ హాస్పిటల్‌కు స్థల పరిశీలన, బిట్రగుంట రైల్వే, పాటూరు చేనేత క్లస్టర్‌కు నిధుల మంజూరు చేయించం, మిథాని పై కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలవడం వంటి వివిధ కార్యక్రమాలతో ఆయన.. జిల్లా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. వివిధ వివిధ ప్రాజెక్టులు జిల్లాకు తెచ్చేందుకు నిరంతరం పని చేస్తున్నారు. ప్రజాసేవే పరమార్థంగా రాజకీయాల్లో కొత్త ఒరవడి తెస్తున్నారు.

ప్రస్తుతం రామాయపట్నం కేంద్రంగా 96 వేల కోట్లతో బీపీసీఎల్ ఏర్పాటుతో పారిశ్రామికంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల పరంగా సమూల మార్పులు రానున్నాయి. బీపీసీఎల్‌తో దాదాపు 15 అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కానుండటంతో ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభించనుంది.


పరిశ్రమ నిర్మాణ సమయంలోనే దాదాపు లక్ష మందికి ఉపాధి లభించనుండటం సాధారణ విషయం కాదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాగా, జిల్లా సమగ్రాభివృద్ధిలో బీపీసీఎల్ ప్లాంట్ ఒక మైలు రాయిగా నిలిచిపోనుందని ఎంపీ వేమిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

- మచిలీపట్నం ఎంపీ వల్లభనేనిని అభినందించిన ఉపముఖ్యమంత్రి
- మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ప్రారంభించిన పవన్ కల్యాణ్

**మంగళగిరి, మహానాడు:** కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ను గురువారం రాత్రి మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభించారు.





మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి చొరవతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (భెల్) సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ.2 కోట్ల నిధులతో ఈ వాహనాన్ని ఏర్పాటు చేసింది. ఈ వాహనం కృష్ణా జిల్లా పరిధిలో ఏడు నియోజక వర్గాల్లో ప్రజలకు సేవలు అందించనుంది.మహిళల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తించేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్క్రీనింగ్ టెస్టులు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉన్నాయి. ఈ వాహనంలో ఏడు రకాల పరికరాలు అమర్చారు.

వారంలో మూడు రోజులపాటు ఒక మండల పరిధిలోని గ్రామాల్లో సంచరిస్తూ అల్ట్రా సౌండ్, మొమోగ్రామ్, రక్త పరీక్షలు, ఎక్స్ రే, కెమికల్ అనాలసిస్, కొలస్కోపీ వంటి పరీక్షలు ఉచితంగా చేస్తారు. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయి. ఈ సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ద్వారా ఏడాదికి 40 వేల మరణాలు అరికట్టవచ్చని వైద్య నిపుణులు తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రజల కోసం ఈ వాహనాన్ని ఏర్పాటు చేసిన భెల్ కంపెనీ ప్రతినిధులను, చొరవ చూపిన ఎంపీని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అభినందించారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి తక్షణం చికిత్స అందించేందుకు ఈ వాహనం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల శాసన సభ్యుడు మండలి బుద్ధప్రసాద్, వర్ల కుమార రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగెండ్ల రాము, బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ, రాష్ట్ర మెడికల్ డెవలప్మెంట్ సర్వీసెస్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారులు, జిల్లా జనసేన నాయకులు పాల్గొన్నారు.



రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన గోదావరి డిస్ట్రిక్ట్ ఫైనాన్షియర్స్ అసోసియేషన్



ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య కుమారుడు విష్ణు స్వరూప్ అకాల మృతి నేపథ్యంలో ఈరోజు కడప నగరంలోనీ కో ఆపరేటివ్ కాలనీలో ఎమ్మెల్సీ నివాసంలో ఎమ్మెల్సీ కుటుంబాన్ని పరామర్శించిన వైసిపి నేత మాజీ మంత్రి ఎమ్మెల్సీ బొత్స సత్యారాయణ

## జ్యోతికి అర్జున అవార్డు... తెలుగువారికి గర్వకారణం

**- అభినందించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు**



**విజయవాడ, మహానాడు:** భారత మహిళా అథ్లెట్, విశాఖకు చెందిన క్రీడాకారిణి యర్రాజీ జ్యోతి అర్జున అవార్డుకు ఎంపికవ్వడం తెలుగు వారంతా గర్వించదగ్గ విషయమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. జాతీయ క్రీడా పురస్కారాలను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తెలుగు బిడ్డను అర్జున అవార్డుకు ఎంపిక చేయడం సంతోషదాయకమన్నారు. ఈ అవార్డు అథ్లెట్ జ్యోతికి మాత్రమే కాదు మన తెలుగువారి విజయంగా భావించాలన్నారు. క్రీడల పట్ల ఆమెకున్న అంకితభావం, పట్టుదలకు ఈ అవార్డు మంచి ప్రోత్సాహమన్నారు.

ఈ సందర్భంగా అర్జున అవార్డుకు ఎంపికైన జ్యోతికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన కోరారు.




రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏపీ జేఏసీ యూనియన్ నాయకులు

## రాజశేఖర్ పార్టీ మారటం ఖాయమేనా?

**వైసీపీలో అడుగడునా అవమానాలు?**

**మర్రి అడుగులు టీడీపీవైపా?**



**చిలకలూరిపేట, మహానాడు:** వైఎస్సార్ సీపీకి చెందిన ఎమ్మెల్సీ, ఆ పార్టీ సీనియర్ నేత మర్రి రాజశేఖర్ పార్టీ మారనున్నారా..? జిల్లాలోనూ, చిలకలూరిపేట నియోజకవర్గంలోనూ ఇప్పుడు ఇదే హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్సార్ సీపీ అవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ పార్టీ కష్టకాలంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరించారు. నాటి ఉప ఎన్నికల్లో గెలుపు కోసం పాటు పడిన రాజశేఖర్ పార్టీ మారుతున్నా రంటే ముందుగా నమ్మరు. కాని వైసీపీలో ఆయన పడ్డ అవమానాలు, సరైన ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం తదితర అంశాలతో పాటు, ఇటీవలకొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం కూడా వీడుతున్నారన్న వాదనకు బలం చేకూరుస్తున్నాయి. సంక్రాంతిలోపు ఆయన అనుచరులతో పార్టీ మారనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

### వైసీపీలో అడుగడుగునా అవమానాలే...

మాజీ ఎమ్మెల్యే దివంగత సోమేపల్లి సాంబయ్య వారసుడిగారాజకీయాల్లోకి ప్రవేశించిన రాజశేఖర్ .... పేదల లాయర్‌గా పిలుచుకొనే వారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన ఇండిపెండింట్ అభ్యర్థిగా తొలిసారి పోటీ చేసిన మర్రి.. టీడీపీకి చెందిన ప్రత్తిపాటి పుల్లారావుపై విజయం సాధించారు. ఆయన పాలన కాలంలోనే నియోజక వర్గంలో అంతర్గత రోడ్లు, లోలెవల్ చాప్టాలు, పసుమర్రు, నరసరావుపేట, చిరుమామిళ్ల లాంటి పెద్ద బ్రిడ్జిలు ఏర్పాటయ్యాయి. ఆ తర్వాత వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరిన మర్రి రాజశేఖర్ పార్టీలో కీలక నేతగా వ్యవహరించారు. కాని అనూహ్యంగా 2019 ఎన్నికల్లో ఎన్ఆర్ ఐ విడదల రజిని పార్టీలో చేరిన కొద్ది రోజుల్లోనే టికెట్ కేటాయించారు.

ఎన్నికల్లో ఆమెను గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రిని చేస్తానని వైసీపీ అధినేత జగన్ ఎన్నికల సభలో హామీ ఇచ్చారు. మంత్రి పదవి మాట దేవుడెరుగు. ఐదేళ్ల కాలంలో విడదల రజినిని మంత్రిగా చేసి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడా నికి సైతం వెనుకంజ వేశారు. ఎన్నికలకు ముందు ఏడాదిలో మర్రికి కేవలం ఎమ్మెల్సీ పదవితోనే సరిపెట్టారు. ఐదేళ్ల పాటు అధికారం ఉన్నా మర్రి రాజశేఖర్ వర్గం ప్రతిపక్షంలో కన్నా దారుణమైన పరిస్థితి అనుభవించారు. అప్పట్లోనే పలుమార్లు వివిధ పార్టీల అధినేతల నుంచి తమ పార్టీలోకి రావాలని ఆహ్వానం వచ్చినా మర్రి రాజశేఖర్ నిరాకరించారు. కాని ప్రతి సందర్భంలోనూ ఎదురైన అవమానాలతో పార్టీ మారాలనే ఆలోచనకు వచ్చినట్టు తెలుస్తోంది.

### టీడీపీవైపే మొగ్గు


రైతు సమస్యలపై కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయాలని వైసీపీ అధిష్ఠానం పిలుపునిచ్చింది. అయితే ఆ కార్యక్రమానికి మర్రి రాజశేఖర్ హాజరు కాలేదు. అనంతరం ఆయన జనసేనలో చేరుతున్నారన్న వార్తలు వచ్చాయి. అయితే, గతం నుంచి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, మరో కేంద్ర మంత్రితో మర్రికి ఉన్న సంబంధాల దృష్ట్యా టీడీపీలోకి వెళ్లే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్న పదవికి రాజీనామా చేస్తారా..? ఆయనకు ఆ పార్టీ నుంచి ఎటువంటి హామీలు లభించనున్నాయన్న అంశాలపై చర్చ కొనసాగు తోంది.గతం నుంచి చిలకలూరిపేట నియోజక వర్గంలో ప్రత్తిపాటి పుల్లారావు టీడీపీ పెద్ద దిక్కుగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆ పార్టీ నుంచే ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ క్రమంలో మర్రి రాజశేఖర్ టీడీపీ చేరిక ప్రత్తిపాటి వర్గం వ్యతిరేకించే అవకాశం లేక పోలేదు. ఈ విషయాన్ని ఏ విధంగా పార్టీ అధిష్ఠానం హ్యాండిల్ చేస్తుందో అన్న ఆసక్తి నెలకొని ఉంది.



సత్తెనపల్లి నియోజకవర్గంలోని అర్హులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను శాసన సభ్యుడు కన్నా లక్ష్మీ నారాయణ గురువారం పంపిణీ చేశారు.



మడకశిర నియోజకవర్గం, ఆగళిపంచాయతీలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు హాజరై, మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవి, తల్లిదండ్రులకు పేరు తేవాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.



పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్‌ను సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, జనవరి 2025

## పేపర్ మిల్లు సమస్యపై సీఎంతోభేటీ కానున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

**రాజమహేంద్రవరం, జనవరి 2:** పేపరు మిల్లు కార్మికుల వేతన సవరణ విషయంపై నెలకొన్న సమస్యను చర్చిందేందుకు ప్రజాప్రతినిధులు శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ కానున్నారు. ఈమేరకు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సీఎంతో అపాయింట్ మెంట్ తీసుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ లతో కల్సి ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎంపీ సమావేశం కానున్నారు. డిసెంబరు 24న కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో కార్మిక శాఖ జాయింట్ లేబర్ కమిషనర్ అధ్వర్యంలో ప్రజాప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పేపరు మిల్లు యాజమాన్యం, కార్మికులతో 2020, 2023 వేతన సవరణ విషయం పై సమావేశం నిర్వహించిన సంగతి తెల్సిందే. ఈసందర్బంగా వేతన సవరణ పరిష్కారం లభించక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్తామని ఎంపీ పురందేశ్వరి ప్రకటించారు. దీంతో శుక్రవారం ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి రోజున ఉపాధ్యాయ దినం

● **తెలంగాణ ప్రభుత్వ సంచలన నిర్ణయం**



**హైదరాబాద్, మహానాడు:** బహుజన చైతన్య స్ఫూర్తి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతి (జనవరి 3)ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సావిత్రి బాయి పూలే ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు.భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రీబాయి పూలే పునాది వేశారని అన్నారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని గుర్తు చేసుకున్నారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సావిత్రీబాయి ఆశయాలను సాధించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళల సాధికారతకు పెద్దపీట వేయటంతో పాటు, ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించే నైపుణ్యాల వృద్ధికి వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు. బీసీలు, బడుగు, బలహీన వర్గాల సామాజిక, రాజకీయ అభ్యున్నతికి పాటుపడే భవిష్యత్తు ఆలోచనలతో రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి సర్వేను తమ ప్రభుత్వం ఇటీవలే పూర్తి చేసిందని అన్నారు.

మహిళలను అక్షరాస్యులను చేయడానికి సావిత్రి బాయి పూలె ఎంతో శ్రమించారని, ఆమె త్యాగాన్ని, కృషికి గుర్తింపుగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళ టీచర్లు సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి ఏడాది ఘనంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## పేలోడ్ నుంచి డేటా వస్తోంది..

● **ఎన్ స్పేస్ టెక్ సీఈవో దివ్య కొత్తమాసు**



**తెనాలి, మహానాడు:** భారత అంతరిక్ష ప్రయోగ సంస్థ ఇస్రో ప్రయోగించిన పీఎస్ఎల్వీ-సీ 60తో నింగిలోకి పంపిన తమ పేలోడ్ నుంచి డేటా బదిలీ జరుగుతోందని ఎన్ స్పేస్ టెక్ సీఈవో దివ్య కొత్తమాసు సంతోషం వ్యక్తం చేశారు. గంగానమ్మపేటలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. స్వదేశీ సామర్థ్యంతో, ఉపగ్రహ కమ్యూనికేషన్లో వినూత్నతను ప్రతిబింబించే స్వేచ్ఛాశాట్-వీఓ మిషన్ పేరుతో 'ఇస్రో', పోయెం-4 ప్లాట్‌ఫాం ద్వారా గత నెల 30వ తేదీ రాత్రి ఈ ప్రయోగం చేపట్టినట్టు చెప్పారు. బుధవారం రాత్రి 9.20 గంటల్నుంచి పేలోడ్ నుంచి డేటా రావటం ప్రారంభమైందని తెలిపారు.

పేలోడ్ డిజైన్, అవసరమైన కంపోనెంట్స్ తయారీ, టెస్టింగ్‌తో సహా ఏడాది పాటు తమ ఇంజినీర్లు రూపొందించిన తొలి దశ పేలోడ్ విజయవంతంగా కార్యకలాపాలను ప్రారంభించటం సంతోషంగా ఉందని దివ్య తెలిపారు. యూహెచ్ఎఫ్ కమ్యూనికేషన్ వ్యవస్థల కచ్చితమైన నిర్ధారణ, భవిష్యత్‌లో ఉపగ్రహ సాంకేతికలలో అభివృద్ధికి తమ ప్రయోగం మార్గాన్ని సుగమం చేస్తుందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా కనెక్టివిటీని పెంపొందించే పరిష్కారాలను సృష్టించటంలో తమ ప్రయోగం మరో ముందడుగుగా పేర్కొన్నారు. సమావేశంలో ఎన్ స్పేస్ టెక్ ఫౌండర్ కొత్తమాసు రఘురామ్, డైరెక్టర్లు కొత్తమాసు కుమార్, మణిశంకర్ పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

● **ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



**గుడివాడ, మహానాడు:** క్రీడారంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు అనేక చర్యలు తీసుకుంటున్నారని, ముఖ్యంగా క్రీడాకారులను ప్రోత్సహించే మంచి ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా అత్యుత్తమ క్రీడా పాలసీని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఇటీవల మైలవరంలో జరిగిన కృష్ణా జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు గెలుచుకున్న లిఫ్టర్లను గురువారం ఏలూరు రోడ్డులోని ఫిట్ జోన్ జిమ్ ఆవరణలో ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పవర్ లిఫ్టింగ్ చేస్తూ.. క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్రంలో గత ఐదేళ్లుగా క్రీడా రంగం నిర్వీర్యం అయ్యిందని, వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతోనే ఈ దుస్థితి కలిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, టీడీపీ నాయకులు గోకవరపు సునీల్, మహమ్మద్ రఫీ, ఫిట్ జోన్ జిమ్ సభ్యులు, బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మంత్రులదే

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత మంత్రులపై ఉందని సీఎం స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులు జరుగుతున్న తీరుతెన్నులు, జలవనరులు, ఆర్థిక ఇబ్బందులుపై సుదీర్ఘ చర్చ జరిగింది.

వివిధ సమస్యలపై మంత్రులతో సీఎం చర్చించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెవెన్యూ, ఫైనాన్స్, పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రులతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు.

### నధుల అనుసంధానంపై చర్చ

గోదావరి - బనకచర్ల అనుసంధానంపై మంత్రులకు సీఎం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కొత్త ప్రాజెక్టుకు ఎలా నిర్మించాలి, నిధుల సమీకరణపై చర్చించారు. కుప్పం, చిత్తూరుకు అదనంగా నీరు ఇచ్చేందుకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజవాయర్, యోగి వేమన నుంచి హంద్రీనీవా లింక్ ద్వారా ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు నదుల అనుసంధానం వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాల కింద నిధుల ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని సీఎం తెలిపారు. పట్టిసీమ వల్ల రాయలసీమకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన లబ్దిపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

### బకాయిలపై పవన్ కల్యాణ్ ఆరా:

రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులపై ఫైనాన్స్ శాఖ ప్రెజెంటేషన్ ఇచ్చింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలు అమలు చేసి తీరుదామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బకాయిలు ఎన్ని ఉన్నాయని డిప్యూడీ సీఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు. రూ.1,30,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

### విశాఖలో ప్రధాని మోదీ పర్యటన:

ఈ నెల 8వ తేదీన విశాఖలో ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ వేయాలని నిర్ణయించారు. ప్రధాని రోడ్షో కూడా నిర్వహించే నేపథ్యంలో దాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు. విశాఖలో ప్రధాని మోదీ ఎన్టీటీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్, విశాఖ రైల్వే జోన్, పారిశ్రామిక నోడ్లకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు.

ప్రధాని మోదీతో కలిసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్లు రోడ్ షో నిర్వహించనున్నారు. విశాఖ సిద్ధి వినాయక ఆలయం నుంచి సభ వేదిక వరకూ జరిగే రోడ్షో కోసం 3 పార్టీలతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు

## విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై బాబు సమీక్ష

(మొదటిపేజీ తరువాయి..)

ఈ ప్రాజెక్టు చేపట్టారు.

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలు కోల్ కత్తా ప్రాజెక్టును చేపట్టాయి. ఇదే తరహాలో ఏపీలో కూడా మెట్రో పాజెక్టులు చేపట్టే అంశంపై కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని సిఎం అన్నారు. ఆ చట్ట ప్రకారమయినా...లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర సాయం చేయాలన్నారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు

### రెండు చోట్లా డబుల్ డెక్కర్

విశాఖ, విజయవాడలలో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నారు. హైవే ఉన్న చోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మిస్తారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లైవోవర్ ఆపైన మెట్రో వస్తుంది. విశాఖలో మొదటి స్టేజ్ లో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కి.మీ, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4 కి.మీ డబుల్ డెక్కర్ మోడల్ లో మెట్రో నిర్మించనున్నారు.

అలాగే విజయవాడలో రామవరప్పాడురింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కి.మీ డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపడతారు. ఇప్పటికే ఈ తరహా మోడళ్లు పలు నగరాల్లో అందుబాటులో ఉన్నాయి.

కాబట్టి మన రాష్ట్రంలోనూ ఈ తరహా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.

కేంద్రంతో త్వరితగతిన సంప్రదింపులు పూర్తి చేసి మెట్రో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 4 ఏళ్లలో రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా లక్ష్యాన్ని నిర్ధేశించుకుని పనిచేయాలని సిఎం అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షలో మంత్రులు నారాయణ, బిసి జనార్ధన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సచివాలయంలో మంత్రివర్గం సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని సి.ఐ.డి. విభాగం అడిషనల్ డీజీపీ డా.ఎ.రవిశంకర్, ఆయన బృందం కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసింది. ఈ సందర్భంగా రవిశంకర్ సి.ఐ.డి. టీమ్ సభ్యులను ఉప ముఖ్యమంత్రివర్యులకు పరిచయం చేశారు.



సచివాలయంలోని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ కార్యాలయంలో ఏపీ ఎన్జీఓ కార్యవర్గానికి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిన విద్యాసాగర్‌ని సంఘం ముఖ్య ప్రతినిధులు, ఏపీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు సమక్షంలో సన్మానించడం జరిగింది.



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కె.విజయానంద్ క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ ఈ రోజు సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నీరబ్ కుమార్ ప్రసాద్‌కి జ్ఞాపిక అందించి సత్కరించారు.





నూజెండ్ల గ్రామం, జిల్లా పరిషత్ హై స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్టడీ మెటీరియల్‌ను సంపూర్ణంగా ఉపయోగించుకొని మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు.




## నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

● **ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు సమస్యలపై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం పలు మీడియా, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నూతన సంవత్సర క్యాలెండరు ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో తానూ గెలిచినప్పటి నుండి పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా మీద దృష్టి సారించానని, వాటి లక్ష్యాన్ని అధిగమించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నగర ప్రజల చిరకాల కోరిక అయిన శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేయబోతున్నదని ఎమ్మెల్యే తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 03, జనవరి 2025



## 'డాకు మహారాజ్' 'దబిడి దిబిడి'

నందమూరి బాలకృష్ణ కథనాయకుడిగా నటించిన సినిమా విడుదలవుతుందంటే తెలుగునాట ఉండే సందడే వేరు. ఈ సంక్రాంతికి ఆయన 'డాకు మహారాజ్' చిత్రంతో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటివరకు రెండు పాటలు విడుదల కాగా, రెండింటికీ మంచి స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడవ గీతం విడుదలైంది. 'డాకు మహారాజ్' చిత్రం నుంచి అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న మూడవ గీతం 'దబిడి దిబిడి'ని తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. విడుదలైన కొద్ది నిమిషాల్లోనే ఈ పాట సామాజిక మాధ్యమాల్లో ఒక ఊపు ఊపుతోంది. నంద మూరి బాలకృష్ణ అంటే డైలాగ్‌లకు పెట్టింది పేరు. అలాంటి బాలకృష్ణ చిత్రాలలోని అత్యంత ప్రజాదరణ పొందిన డైలాగ్ లతో రూపుదిద్దుకున్న 'దబిడి దిబిడి' గీతం అభిమానులకు నిజమైన విందును అందిస్తోంది. ఈ మాస్ నృత్య గీతాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించారు. ఈ పాటలో బాలకృష్ణతో కలిసి ఊర్వశి రౌతేలా కాలు కదిపారు. తమ అసాధారణ ఎనర్జీతో, అదిరిపోయే స్టెప్పులతో మాస్ ప్రేక్షకులు మెచ్చేలా పాటను మలిచారు. నందమూరి బాలకృష్ణ సినిమా అంటే తమన్ ఏ స్థాయిలో సంగీతం అందిస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వీరి కలయికలో వచ్చే ప్రతి పాట ప్రేక్షకులని రంజింపచేస్తుంది. ఇప్పుడు 'దబిడి దిబిడి' కోసం తమన్ మరోసారి అద్భుతమైన సంగీతాన్ని అందించారు. వాగ్దేవి తన శక్తివంతమైన గాత్రంతో పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. ఇక ప్రతిభావంతులైన గీత రచయిత కాసర్ల శ్యామ్ సాహిత్యం గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాలి. సంగీతానికి తగ్గట్టుగా డైలాగ్‌లతో అద్భుతమైన సాహిత్యం అందించారు.

## పెద్ద విజయాన్ని అందుకుంటున్న "డ్రింకర్ సాయి"



ఇయర్ ఎండ్‌లో చిన్న చిత్రంగా రిలీజై పెద్ద విజయాన్ని సాధించింది "డ్రింకర్ సాయి" మూవీ. ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మంచి వసూళ్లు దక్కుతున్నాయి. ప్రేక్షకుల ఆదరణ చూసి స్మాల్ ఫిల్మ్ బిగ్ హిట్ అంటూ అటు ట్రేడ్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. "డ్రింకర్ సాయి" లోని కథా కథనాలు మేకింగ్ అటు మాస్, ఇటు క్లాస్ ఆడియెన్స్ ను ఆకట్టుకుంటున్నాయి. సినిమాలోని ఎమోషన్స్ ఫ్యామిలీ ఆడియెన్స్ కు రీచ్ అయ్యింది. తెలంగాణతో చూస్తే ఏపీలో ఈ మూవీకి ఎక్కువగా కలెక్షన్స్ వస్తున్నాయి.

రూరల్ ఏరియాల్లో సైతం ఇంప్రెసివ్ కలెక్షన్స్ అందుకుంటోంది "డ్రింకర్ సాయి" సినిమా. ఫన్ ఎలిమెంట్స్, లవ్ స్టోరీ, సూపర్ హిట్ మ్యూజిక్, ఫైట్స్..ఇవన్నీ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటున్నాయి. "డ్రింకర్ సాయి" చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. గత నెల 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యునానమస్‌గా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది.

### కొత్త ఓటీటీ ఫ్లాట్ ఫాం

## 'గ్లోపిక్స్'




వినోద రంగంలో విప్లవాత్మక మార్పుల్ని తీసుకు వచ్చేందుకు కొత్త ఓటీటీ రాబోతోంది. బెంగళూరు బేస్డ్‌గా ఈ కొత్త ఓటీటీ సంస్థ "గ్లోపిక్స్' కార్యకలాపాలు సాగించనుంది. ఈ కొత్త ఏడాది ప్రారంభంలోనే గ్లోపిక్స్ సంస్థ ఓ అడుగు ముందుకు వేసింది. గ్లోపిక్స్ లోగోను అధికారికంగా ప్రారంభించారు. ఈ ఏడాది వేసవిలో పూర్తి స్థాయిలో ఈ ఓటీటీ సంస్థ అందుబాటులోకి రానుంది. గ్లోపిక్స్‌ను విన్సే ఎల్ ఏ, అనిత సంయుక్తంగా స్థాపించగా.. లోకేష్ సన్నయ్య ఫౌండర్, మెంబర్/సిఎమ్ఓ ఫౌండింగ్, మెంబర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ లోగోను సౌత్‌లో మూడు చోట్ల ఘనంగా లాంచ్ చేసారు. బెంగళూరు, కొచ్చి, హైదరాబాద్ వంటి ప్రదేశాల్లో ఈ లోగోను లాంచ్ చేసారు. ఇక ఈ ఫ్లాట్ ఫాంలో ఆసక్తికరమైన చిత్రాలు, వెబ్ సిరీస్‌లు, డాక్యుమెంటరీలు, రియాల్టీ షోలు అంటూ 360 డిగ్రీల ఎంటర్టైన్మెంట్‌ను అందించబోతున్నారు.



## మా పార్టీ సేవ చేయడానికే కానీ
# సంపాదించడానికి కాదు..

### రాంచరణ్ "గేమ్ ఛేంజర్" ట్రైలర్..

హైదరాబాద్: గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం గేమ్ ఛేంజర్.. శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఈ మూవీని 2025 జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు..

ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. కడుపు నిండా వంద ముద్దలు తిన్న ఏనుగు ఒక ముద్ద వదిలి పెడితే పెద్దగా దానికొచ్చే నష్టమేం లేదు. కానీ, అది లక్ష జీవానికి ఆహారం అంటూ మొదలైంది ట్రైలర్.. మా పార్టీ సేవ చేయడానికే కానీ, సంపాదించడానికి కాదంటూ సాగుతున్న డైలాగ్స్ అందరినీ ఆలోచింప జేసేలా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది..

ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్ర ఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## యూట్యూబ్‌ని షేక్ చేస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం' సాంగ్స్

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ కొలాబరేషన్‌లో హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాం తికి వస్తున్నాం' ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. విడుదలైన మూడు పాటలు సెన్సేషన్ క్రియేట్ చేశాయి. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన గోదారి గట్టు, మీను, బ్లాక్ బస్టర్ పొంగల్ ట్రాక్స్ యూట్యూబ్, అన్ని మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో మోత మోగిస్తున్నాయి. బ్లాక్‌బస్టర్‌పొంగల్ సాంగ్ ప్రస్తుతం 3వ స్థానంలో ఉంటూ పండగ వైబ్‌ని రెట్టింపు చేసింది. మీను సాంగ్ 6వ స్థానంలో ఆడియన్స్ అలరిస్తోంది. విడుదలైన ప్పటి నుంచి టాప్ ట్రెండింగ్‌లో వున్న గోదారిగట్టు సాంగ్10వ స్థానంలో అదరగొడుతోంది. ఈ మూడు పాటలకు 85 మిలియన్ల వ్యూస్ దాటాయి, ఈ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్ పాటలకున్న పాపులారిటీని తెలియజేస్తు న్నాయి. సాంగ్స్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్స్ లో ఫ్యాన్స్ డ్యాన్స్ కవర్‌లు, రీల్స్ లో కూడా టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. ఈ మూడు పాటలు 100 మిలియన్ వ్యూస్ కి చేరువయ్యాయి. సెన్సేషనల్ హిట్‌గా నిలిచిన 'సంక్రాంతికి వస్తున్నాం' ఆల్బమ్ ఈ సీజన్‌లో మోస్ట్ సెలబ్రేటెడ్ ఆల్బమ్ గా అదరగొట్టింది.



## 'పాంచ్ మినార్'
# ఫస్ట్ లుక్

యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో ఓ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ రూపొందుతోంది. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్‌ఎల్‌పి బ్యానర్ పై మాధవి, ఎమ్ఎస్ఎమ్ రెడ్డి నిర్మిస్తున్నారు. అందరికీ న్యూ ఇయర్ విషెస్ తెలియజేస్తూ మేకర్స్ ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు. ఈ మూవీకి 'పాంచ్ మినార్' అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు. టైటిల్ ఫాంట్ చాలా ఎట్రాక్టివ్ గా వుంది. హీరో రాజ్ తరుణ్ కార్ టాప్ పై రిలాక్స్ అవుతున్నట్లు ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. చెక్ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి ఎనర్జిటిక్ లుక్ లో కనిపించారు రాజ్ తరుణ్. కార్ పై ఓపెన్ చేసి సూట్ కేస్ నుంచి డబ్బు గాల్లోకి ఎగరడం ఇంట్రస్టింగ్ గా వుంది. మోషన్ పోస్టర్ లో ప్రజెంట్ చేసి థీమ్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో రాశి సింగ్ హీరోయిన్ గా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144